

APTEL 2009/31957

నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి సంపుటి 20 సంచిక 63 బుధవారం 25 2026 పేజీలు 8 వెల- 5 రూ

గజం ధర ఎంత పలికేనో!

3లో

GHMC GREATER HYDERABAD MUNICIPAL CORPORATION

పేద కుటుంబాలకు కొండంత అండగా

ఇందిరమ్మ కుటుంబ బీమా



2లో

- సన్న బియ్యం పంపిణీకి రూ.25 కోట్ల వ్యయం
- సోమనపల్లిలో రూ.250 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం
- పుష్కరాల నిర్వహణకు రూ.70 కోట్లతో అభివృద్ధి పనులు
- పేదల సంక్షేమం, గ్రామీణ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది
- గంగారంలో పథకాన్ని ప్రారంభించిన మంత్రి వివేక్ వెంకటస్వామి

మంచిర్యాల జిల్లా **నీలగిరి వార్త** పేద, బడుగు, బలహీన వర్గాల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి చెన్నూరు

మెటా కేసులో ఒక న్యాయం..

2లో

మహా న్యూస్ కేసులో మరో న్యాయం: ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

- మెటా కార్యాలయంపై దాడి చేసిన కాంగ్రెస్ నేతలకు వీఐపీ ట్రీట్‌మెంట్ ఇచ్చారంటూ విమర్శ
- కాంగ్రెస్ నేతలను ప్రివెంటివ్ కస్టడీలోకి తీసుకుని ఇంటికి పంపించారని ఆరోపణ
- మహా న్యూస్ కార్యాలయంపై దాడి సమయంలో బీఆర్ఎస్ శ్రేణులను 16 రోజులు జైల్లో పెట్టారని గుర్తుచేసిన ప్రవీణ్ కుమార్



మోదీ--మెర్జ్ ఫోన్ సంభాషణ..

భారత్--జర్మనీ బంధంపై కీలక చర్చలు



మిగతా 2లో

- ప్రధాని మోదీకి ఫోన్ చేసిన జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడరిక్ మెర్జ్
- భారత్--జర్మనీ ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపై చర్చ
- భారత్ ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై ఇరుదేశాల నేతల మంతనాలు
- స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంతో వాణిజ్యం, పెట్టుబడులకు కొత్త అవకాశాలు
- ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపై అభిప్రాయాల మార్పిడి
- ప్రపంచ శాంతి, స్థిరత్వం కోసం కలిసి పనిచేయాలని నిర్ణయం

న్యూఢిల్లీ, **నీలగిరి వార్త** ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడరిక్ మెర్జ్ ఇవాళ (మంగళవారం) ఫోన్ చేశారు. ఈ సందర్భంగా భారత్-జర్మనీ ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం, భారత్-యూరోపియన్ యూనియన్ (ఈయూ) స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై ఇరుదేశాల నేతలు చర్చించారు. రక్షణ, అధునాతన సాంకేతిక రంగాల్లో పరస్పర సహకారంపై మంతనాలు జరిపారు.

మూసీ పునరుజ్జీవం, రేడియల్ రోడ్ల నిర్మాణ పనులపై

సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

- మూసీ ప్రాజెక్టు ఫేజ్-1 పనులు జనవరి 2027లో ప్రారంభం
- హిమాయత్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు 9.20 కి.మీ. మేర జోన్-1ఏ పనులు
- ఉస్మాన్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు 11.8 కి.మీ. మేర జోన్-1బీ అభివృద్ధి
- మూసీ ప్రాజెక్టు పనులకు ఇప్పటికే టెండర్ల ప్రక్రియ ప్రారంభం
- మిరాలం చెరువు అభివృద్ధి, పూడికతీత పనులు వేగవంతం చేయాలి
- మిరాలం ట్యాంక్ పనులు జనవరి 2028 నాటికి పూర్తి చేయాలి
- రేడియల్ రోడ్ల నిర్మాణం, భూసేకరణ ప్రక్రియలో వేగం పెంచాలి
- గండిపేట ఆధునిక గోశాల నిర్మాణం మార్చి 2027 నాటికి పూర్తి చేయాలి
- నగరాభివృద్ధి పనులన్నీ నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

మిగతా 2లో



హైదరాబాద్:**నీలగిరి వార్త**

:మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టు, రేడియల్ రోడ్ల నిర్మాణం, పట్టణాభివృద్ధి పనుల పురోగతిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ అభివృద్ధి పనుల ప్రస్తుత స్థితిగతులు, భూసేకరణ, టెండర్ల ప్రక్రియ, పనుల ప్రారంభానికి చేపడుతున్న ఏర్పాట్లపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

మూసీ పునరుజ్జీవం ఫేజ్-1పై ప్రత్యేక దృష్టి

మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టు ఫేజ్-1 పనులకు సంబంధించి అధికారులు ముఖ్యమంత్రికి వివరాలు అందించారు. ఫేజ్-1లో భాగంగా హిమాయత్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు 9.20 కిలోమీటర్ల ప్రాంతాన్ని జోన్-1ఏగా, ఉస్మాన్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు 11.8 కిలోమీటర్ల ప్రాంతాన్ని జోన్-1బీగా విభజించి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.

జనవరి 2027లో పనులు ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని, ఇప్పటికే టెండర్ల ప్రక్రియ ప్రారంభించినట్లు వెల్లడించారు.

మిగతా 2లో



ఎన్నికల పారదర్శకంగా నిర్వహించాలి

2 లో

- కౌంటింగ్ ప్రక్రియ వేగవంతంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేయాలి
- పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, పోస్టల్ బ్యాలెట్ల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- నామినేషన్ల పరిశీలనలో నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలి
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా

- సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ ప్రజలను తప్పదోవ పట్టిస్తున్నారని హరీశ్‌రావు విమర్శ
- నీళ్ల లెక్కలు అడిగితే అబద్ధాలతో ఎదురుదాడి చేస్తున్నారని మండిపాటు
- కేసీఆర్ పోరాటంతోనే తెలంగాణకు సాగునీటి ప్రాజెక్టులు, ఆయకట్టు వచ్చాయని వెల్లడి
- జూరాల, సింగూరు, ఎస్సారెస్పీ నీటి కేటాయింపులపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీత
- ఎస్సారెస్పీ కింద కేసీఆర్ హయాంలో 9 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చామని స్పష్టీకరణ
- ఎల్లంపల్లితో పాటు పలు ప్రాజెక్టులను పూర్తి చేసింది కేసీఆరేనని వ్యాఖ్య

తెలంగాణ నీటి వాటాపై

రేవంత్ ప్రభుత్వాన్ని నిలదీసిన హరీశ్‌రావు

కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాను 299 టీఎంసీలకు పరిమితం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆరోపణ

299:512 టీఎంసీల తాత్కాలిక ఒప్పందానికి కాంగ్రెస్ పాలకులే కారణమని విమర్శ

తెలంగాణకు 50:50 నిష్పత్తిలో కృష్ణా జలాలు కావాలని కేసీఆర్ కేంద్రాన్ని కోరారని వెల్లడి

నీటి వాటా కోసం కేంద్రానికి 30కి పైగా లేఖలు రాసిన కేసీఆర్

299 టీఎంసీల వాటా శాశ్వతమైతే ట్రిబ్యునల్ కోసం ఎందుకు పోరాడారని రేవంత్‌ను ప్రశ్నించిన హరీశ్‌రావు

2025లోనూ 299:512 తాత్కాలిక ఒప్పందానికి రేవంత్ ప్రభుత్వం ఎందుకు అంగీకరించిందని నిలదీత



హైదరాబాద్, **నీలగిరి వార్త**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మళ్లీ అబద్ధాల వరద పారించాడని, బీఆర్ఎస్‌పై బురద జల్లేందుకు విఫలయత్నం చేశాడని, నీళ్లెత్తుమంటే దుమ్మెత్తి పోస్తున్నాడని, మోకాలుకు బోడిగుండుకు ముడిపెట్టి అతి తెలివితేటలు ప్రదర్శించాడని బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. 'మేం నీళ్ల లెకలు అడుగుతుంటే కల్లు తాగిన కోతి లెక మాట్లాడుతున్నవ్. ఫ్రస్ట్రేషన్ ఎందుకు వస్తున్నది నీకు రేవంత్‌రెడ్డీ? చంద్రబాబు దాసుడు ఆదిత్యానాథ్ దాసును పకన పెట్టుకొని మాట్లాడుతున్నవ్. నాడైనా నేడైనా తెలంగాణ ద్రోహివి నువ్వే. ఉరితీయాల్సింది నిన్ను..

హామీల అమల్లో విఫలమైన

కూటమి ప్రభుత్వం



2లో

- ఓటమి భయంతో అక్రమాలకు తెగపడుతున్న వైనం
- స్థానిక సంస్థల ఎన్నికల్లో అడుగడుగునా అరాచకం
- ఆగ్రహం వ్యక్తం చేసిన వైయస్సార్సీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి

ఆలయాల పేరుతో వైసీపీ రాజకీయ డ్రామాలు

2లో

- భక్తుల విశ్వాసాలతో చెలగాటమా?
- భూమన కరుణాకర్ రెడ్డి అసత్య ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా
- ఐదేళ్ల వైసీపీ పాలనలో జరిగిన ఆలయాలపై
- దాడులకు సమాధానం చెప్పే ధైర్యం ఉందా?



లాభాల పంట పండించేలా 'సాగు' కార్యాచరణ

ప్రారంభించాలని, ప్రతినెలా పురోగతిపై సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు. ఇందులో ప్రకృతి వ్యవసాయం, మైక్రో ఇరిగేషన్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఉద్యాన పంటల్లో కొత్త రకాలను పరిచయం చేస్తూ ఆధునిక సాగు విధానాలను ప్రోత్సహించాలని తెలిపారు. ఉద్యానవన రంగంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు, బలోపేతం చేసేందుకు ప్రత్యేకంగా 'హార్టికల్చర్ సమ్మిట్'ను నిర్వహించాలని అధికారులను సీఎం ఆదేశించారు. అలాగే ఫుడ్ ప్రాసెసింగ్ రంగాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని, పంటల ఉత్పత్తి నుంచి ప్రాసెసింగ్, మార్కెటింగ్ వరకు సమగ్ర వ్యవస్థను అభివృద్ధి చేయాలని సూచించారు. ఉద్యానవన పంటల సాగుతో కరువు పరిస్థితులను అధిగమించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఉద్యానవన సాగులో అన్ని రాష్ట్రాల కంటే ఏపీ ముందుందని అధికారులు వివరించారు. వ్యవసాయంలో ఆధునిక యంత్రాల వినియోగాన్ని పెంచాలని ముఖ్యమంత్రి సూచించారు. అందుబాటులో ఉన్న ఆధునిక వ్యవసాయ యంత్రాలను ప్రదర్శించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. ఆధునిక పంటల సాగును ప్రోత్సహించడంతో పాటు కొత్త రకాల పంటలను రైతులకు పరిచయం చేయాలని, భూసార పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. రైతులతో పాటు కౌలు రైతుల ప్రయోజనాలను కూడా కాపాడాలని సూచించారు.

తుఫాన్లను తట్టుకునేలా పంటల సాగు క్యాలెండర్:

తుఫాన్ల కారణంగా పంటలకు నష్టం వాటిల్లకుండా అవసరమైతే పంటల సాగు క్యాలెండర్‌ను ముందుకు జరపాలని సీఎం ఆదేశించారు. వచ్చే ఖరీఫ్ సీజన్ నుంచి సాగును ముందుగానే ప్రారంభించి తుఫాన్ల ప్రభావం పంటలపై పడకుండా చూడాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయంలో సాగు చేసిన వరి పంటలకు ఇటీవల సంభవించిన తుఫాన్లతో పెద్దగా నష్టం వాటిల్లలేదని, దీనిపై వరి రైతుల్లో అవగాహన కల్పించాలని సీఎం సూచించారు. ప్రతి పంట సీజన్ ప్రారంభానికి ముందే సమగ్ర యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సీఎం సూచించారు. వాతావరణ పరిస్థితులు, మార్కెట్ అవసరాలు, నీటి లభ్యత, పంటల సాగు కాలం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. 2027-28 నాటికి 26.5 లక్షల మంది రైతులు ప్రకృతి వ్యవసాయం చేసేలా ప్రోత్సహించాలని, ప్రకృతి వ్యవసాయాన్ని మరింత విస్తరించాలని తెలిపారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించే రైతులను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక ప్రోత్సాహకాలను వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ అంశానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన జీవోను ఉటంకిస్తూ మరోసారి కేంద్రానికి లేఖ రాయాలని తెలిపారు.

అలాగే, కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు సమర్థ నీటి నిర్వహణ చేపట్టాలని సీఎం సూచించారు. జలధార-2 పనులను మార్చి నాటికి పూర్తి చేయాలని, అవసరమైతే జలధార-3 కార్యక్రమాన్ని కూడా చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. రాష్ట్రంలో వర్షపాతం ఎంత నమోదవుతోంది, భూగర్భ జలాల లభ్యత ఎంత ఉందనే అంశాలపై కచ్చితమైన సమాచారం అందుబాటులో ఉండాలని, వర్షపు నీటి వినియోగం, భూగర్భ జలాల సంరక్షణకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు.

మూసీ పునరుజ్జీవం, రేడియల్ రోడ్ల నిర్మాణ పనులపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష



మిరాలం చెరువు అభివృద్ధికి ఆదేశాలు

మిరాలం ట్యాంక్ అభివృద్ధి పనుల పురోగతిపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. జనవరి 2028 నాటికి పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు వివరించారు. చెరువు అభివృద్ధితో పాటు, ఎంతోకాలంగా పేరుకుపోయిన పూడికను తొలగించే చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

రేడియల్ రోడ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

రేడియల్ రోడ్ల నిర్మాణం, భూసేకరణ పురోగతిపై అధికారులు ముఖ్యమంత్రికి నివేదిక అందించారు. రోడ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని, భూసేకరణకు సంబంధించిన ప్రక్రియను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని సీఎం సూచించారు.

ఆధునిక గోశాల పనులు త్వరగా పూర్తి చేయాలి

గండిపేట వద్ద నిర్మాణంలో ఉన్న ఆధునిక గోశాల పనుల పురోగతిని కూడా ముఖ్యమంత్రి సమీక్షించారు. మార్చి 2027 నాటికి నిర్మాణ పనులు పూర్తి చేసేలా వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. మొత్తంగా నగర అభివృద్ధికి కీలకమైన మూసీ పునరుజ్జీవం, రేడియల్ రోడ్లు, చెరువుల అభివృద్ధి, ఆధునిక గోశాల నిర్మాణ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు.

మోదీ--మెర్జ్ ఫోన్ సంభాషణ.. భారత్--జర్మనీ బంధంపై కీలక చర్చలు



ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలు, ప్రపంచ శాంతి, స్థిరత్వానికి సంబంధించిన అంశాలపైనా అభిప్రాయాలు పంచుకున్నారు. ఈ విషయాన్ని వెల్లడిస్తూ ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ) ఓ ప్రకటన విడుదల చేసింది.ప్రధానమంత్రి కార్యాలయం తెలిపిన వివరాల ప్రకారం.. పురోగతిపై మోదీ, మెర్జ్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ఏడాదితో ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 75 సంవత్సరాలు పూర్తవుతున్న నేపథ్యంలో పరస్పర సహకారాన్ని మరింత విస్తరించాలని ఇద్దరు నేతలు పునరుద్ఘాటించారు.

ముఖ్యంగా రక్షణ రంగం, అధునాతన సాంకేతిక పరిజ్ఞానం వంటి కీలక రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేసుకోవాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా భారత్-ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కూడా చర్చకు వచ్చింది. ఈ ఒప్పందం అమల్లోకి వస్తే ఇరుదేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడుల విస్తరణకు కొత్త అవకాశాలు అందుబాటులోకి వస్తాయని మోదీ, మెర్జ్ అభిప్రాయపడ్డారు.

ఇదే సమయంలో ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపైనా మోదీ, మెర్జ్ చర్చించారు. ప్రపంచవ్యాప్తంగా శాంతి, స్థిరత్వాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని అభిప్రాయపడ్డారు. అలాగే, ప్రస్తుత ప్రపంచ సవాళ్లను ఎదుర్కొనేందుకు బహుళపక్ష అంతర్జాతీయ వేదికలపై పరస్పర సహకారాన్ని కొనసాగించడం అవసరమని స్పష్టం చేశారు. తాజా ఫోన్ సంభాషణతో భారత్-జర్మనీ సంబంధాలను రక్షణ, సాంకేతికత, వాణిజ్యం, పెట్టుబడుల రంగాల్లో మరింత ముందుకు తీసుకెళ్లాలన్న ఇరుదేశాల నిబద్ధత మరోసారి వెల్లడైంది. కాగా, సెప్టెంబర్ 10న కూడా ప్రధాని మోదీ, మెర్జ్ మధ్య ఫోన్ సంభాషణ జరిగింది.

ఆలయాల పేరుతో వైసీపీ రాజకీయ డ్రామాలు

ఆత్మకూరు, రేణిగుంట మండలం అంజనేయపురం గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయానికి సంబంధించి వైసీపీ నాయకులు, ముఖ్యంగా మాజీ టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి చేస్తున్న అసత్య ప్రచారాన్ని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తీవ్రంగా ఖండించారు. మంగళవారం ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ అంశంపై స్పందించిన మంత్రి వాస్తవాలను పక్కనపెట్టి రాజకీయ ప్రయోజనాల కోసం హిందూ దేవాలయాలను వివాదాల్లోకి లాగడం వైసీపీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు.

తెలంగాణ నీటి వాటాపై రేవంత్ ప్రభుత్వాన్ని నిలదీసిన హరీశ్‌రావు

మంత్రి ఉత్తమ్‌ను' అంటూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో శాసనమండలి ప్రతిపక్షనేత మధుసూదనాచారి, మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కార్పొరేషన్ మాజీ చైర్మన్లు దేవీ ప్రసాద్, ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులతో కలిసి హరీశ్ మంగళవారం ప్రత్యేకంగా మీడియా సమావేశం నిర్వహించారు. నీళ్ల విషయంలో రేవంత్‌రెడ్డి చేసిన ఆరోపణలన్నీ అబద్ధాలని ఆధారాలతో సహా బట్టబయలు చేశారు.

కేసీఆర్ నిలదీస్తేనే కాంగ్రెస్ పరుగులు

జూరాలను కట్టి మూలకు పెట్టారని కేసీఆర్ నిలదీశాక, గులాబీ జెండా ఎత్తిన తరువాతనే కర్ణాటకకు పరుగులు పెట్టి పరిహారం డబ్బులు కట్టారని హరీశ్ వివరించారు. 'కేసీఆర్ పోరా టం వల్లే మెదక్ జిల్లాకు ఆయకట్టు వచ్చింది. గులాబీ జెండా ఎత్తిన తర్వాతే సింగూరు నుంచి 40 వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చేందుకు జీవో ఇచ్చింద్రు. ఎస్సారెస్పీ కింద 5 లక్షల ఎకరాలు పారలేదు. కేసీఆర్ 9 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చిండ్రు. ఎస్సారెస్పీ స్టేజీ 2లో తుమ్మలు మొలిచినయ్. ఉత్తమ్ సొంత జిల్లా తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడకు కూడా గులాబీ జెండా ఎగిరిన తర్వాతే నీళ్లు వచ్చినయ్. ఉమ్మ డి రాష్ట్రంలో కాంగ్రెస్ నేతలు ఎస్సారెస్పీ నుం చి ధవళేశ్వరం వరకు గోదావరి మీద ఒక ఆనకట్ట కట్టిండ్రా? చుక నీళ్లైనా తెచ్చిండ్రా? ఎల్లంపల్లిని పూర్తి చేసింది.. మేడిగడ్డ, అన్నా రం, సుందిళ్ల, సమ్మక్కసాగర్, సీతమ్మసాగర్‌ను కట్టింది కేసీఆరే' అని పునరుద్ఘాటించారు.

299 టీఎంసీల పాపం కాంగ్రెస్‌దే

'కృష్ణాలో 299 టీఎంసీల వాటా తెచ్చింది రేవంత్ పకన కూర్చున్న కాంగ్రెస్ పాపాత్ములే. 299:512 టీఎంసీలకు కర్త, కర్మ, క్రియ కాంగ్రెస్ పార్టీయే' అని హరీశ్ వివరిం చారు. ఏడాదికే పరిమితం. ట్రిబ్యునల్ ముందుగానీ, కోర్టు ఆర్డర్ల ముందుగానీ చెల్లదని, తాత్కాలికమని అందులోనే ఉన్నది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత కేసీఆర్ ఢిల్లీ వెళ్లి ప్రధాని మోదీని కలిసి సెక్షన్ 3 కింద ట్రిబ్యునల్ వేయాలని కంప్లయింట్ ఇచ్చిండ్రు.

మెటా కేసులో ఒక న్యాయం..

మహా న్యూస్ కేసులో మరో న్యాయం: ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

పేస్ బుక్ మెటా ఆఫీస్‌పై దాడి చేసిన కాంగ్రెస్ నేతలను పోలీసులు ప్రివెంటివ్ కస్టడీకి తీసుకొని మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో పెట్టి వాళ్లను ఇంటికి పంపించేశారని బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. ఈ విషయమై ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ..ఏదో పేరుకు ఎఫ్ ఐఆర్ చేశారు.. గతంలో ఇదే ప్రభుత్వమున్నప్పుడు కేటీఆర్ మీద అశ్లీల థంబ్‌నెయిల్స్ పెట్టారని మహా న్యూస్ ఛానల్ ఆఫీసు అద్దాలు పగలగొడితే బీఆర్ఎస్ శ్రేణులను 16 రోజులు జైల్లో పెట్టారని గుర్తు చేశారు.రైతులకు ప్రభుత్వం అన్యాయం చేస్తుందని ఒక మెసేజ్‌ను ట్విటర్‌లో ఫార్వర్డ్ చేసినందుకు నల్ల బాలు అనే సోషల్ మీడియా కార్యకర్తను అన్నం తింటుంటే ప్లేటును తన్నుకుంటూ లాక్కెళ్లి కరీంనగర్ జైలులో పెట్టారు. కానీ మెటా ఆఫీసు మీద దాడి చేసిన కాంగ్రెస్ గుండాలకు వీఐపీ ట్రీట్‌మెంట్ ఇచ్చి పంపించారు. వాళ్ల మీద ముఖ్యమంత్రి ఇప్పటిదాకా స్టేట్‌మెంట్ ఇయ్యరని మండిపడ్డారు. బహూశా సీఎం రేవంత్‌రెడ్డి వాళ్లను మెచ్చుకుని ఉంటడు.. బంతిపూల దండేసి ఉంటడు.. రాబోయే రోజుల్లో నీకు తప్పకుండా కార్పొరేషన్ చైర్మన్ ఇస్తానని వాళ్లకు చెప్పి ఉంటడు కాబట్టే ఒకరి మీద ఒకరు దాడి చేసి ఆ వీడియోలను కూడా రేవంత్ రెడ్డికి చేరేట్లు చూశారన్నారు.

సంధ్యారావు బీఆర్ఎస్ ఇంటర్నేషనల్ సెక్రటరీ అనే ఒక ఫేక్ హ్యాండిల్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టిన గొప్ప సీఎం మన రేవంత్ రెడ్డి.. మెటా కేసులో ఒక న్యాయం.. 'మహా' కేసులో మరో న్యాయం.. అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు.

ఎన్నికల పారదర్శకంగా నిర్వహించాలి



అమరావతి,రాష్ట్రంలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి కౌంటింగ్ ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, నామినేషన్ల పరిశీలన, పోస్టల్ బ్యాలెట్ల నిర్వహణ, శాంతిభద్రతలు తదితర అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా సూచించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి అధికారులతో మంగళవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో మేయర్, మున్సిపల్ చైర్‌పర్సన్, వార్డు కౌన్సిలర్ల ఎన్నికలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు కోసం గతంలో కంటే రెండు నుంచి మూడు రెట్లు అధికంగా కౌంటింగ్ టేబుళ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఒక్కో రౌండ్ కౌంటింగ్‌కు పట్టే సమయాన్ని ముందుగానే అంచనా వేసి, అవసరమైన మేరకు టేబుళ్లు, సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల లోపు కౌంటింగ్ ప్రక్రియ పూర్తిచేసి, తుది ఫలితాలు ప్రకటించేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని తెలిపారు.

పేద కుటుంబాలకు కొండంత అండగా ఇందిరమ్మ కుటుంబ బీమా



మండలం గంగారం గ్రామంలో ప్రారంభించారు. కుటుంబ పెద్దను కోల్పోయి ఆపదలో పడిన కుటుంబాలకు ఈ పథకం కొండంత అండగా నిలుస్తుందని మంత్రి పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, దేశంలో మరెక్కడా లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. గతంలో భూమి ఉన్నవారికే బీమా సదుపాయం అందేదని, ప్రస్తుతం అర్హులైన ప్రతి కుటుంబానికి బీమా రక్షణ కల్పిస్తున్నామని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సుమారు 40 లక్షల మందికే రైతు బీమా సదుపాయం ఉండేదని, ప్రస్తుతం కోటి మందికి పైగా ప్రజలకు ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని అందిస్తున్నామని వివరించారు.గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేద, బడుగు, బలహీన వర్గాలకు ఇందిరమ్మ ఇళ్లు, భూములు అందించిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రస్తుత ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు.

హామీల అమల్లో విఫలమైన కూటమి ప్రభుత్వం

తాడేపల్లి, రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో కూటమి ప్రభుత్వం అధికారులను అడ్డం పెట్టుకుని అడుగడుగునా అక్రమాలు, దౌర్జన్యాలకు పాల్పడుతోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైన కూటమి పాలనలో ధరల పెరుగుదల, పాలనా వైఫల్యాలతో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని తేల్చి చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్న భయంతో మహిళా అభ్యర్థుల చీరలు లాగుతూ, టీడీపీ గుండాలు వారిని నామినేషన్ వేయనీయకుండా అడ్డుకోవడంతో పాటు, చివరికి తాలిబొట్టు వివరాలు రాయలేదన్న సాకుతో నామినేషన్ తిరస్కరించే నీచానికి దిగజారారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

హైదరాబాద్ వీధుల్లో బజ్జీలు వేసిన హీరో విజయ్ ఆంటోనీ..

సినిమా ప్రమోషన్లు అంటే సాధారణంగా స్టార్ హోటళ్లలో ప్రెస్ మీట్లు, మీడియా ఇంటర్వ్యూలు, భారీ ఈవెంట్లు గుర్తుకొస్తాయి. అయితే కొందరు హీరోలు మాత్రం తమ సినిమాలను ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లేందుకు వినూత్నమైన మార్గాలను ఎంచుకుంటుంటారు. ఈ విషయంలో 'బిచ్చగాడు' ఫేమ్, తమిళ స్టార్ హీరో విజయ్ ఆంటోనీ ఎప్పుడూ ప్రత్యేకమే. తన సినిమాల కథల ఎంపికలోనే కాకుండా ప్రచార కార్యక్రమాల్లోనూ విభిన్నంగా వ్యవహరించే ఆయన.. తాజాగా తన కొత్త సినిమా 'నాన్న కుట్టి' ప్రమోషన్ల కోసం హైదరాబాద్ వీధుల్లోకి వచ్చారు. అమీర్‌పేటలో సామాన్యుడిలా తిరుగుతూ, స్వయంగా మిర్చి బజ్జీలు వేస్తూ, ఇరానీ చాయ్ తాగుతూ సందడి చేశారు.తన తాజా చిత్రం 'నాన్న కుట్టి' ప్రమోషన్లలో భాగంగా సోమవారం సాయంత్రం విజయ్ ఆంటోనీ హీరోయిన్ ప్రీతి ఆస్రానీతో కలిసి హైదరాబాద్‌లోని అమీర్‌పేటకు చేరుకున్నారు. ఎలాంటి హంగూ ఆర్భాటం లేకుండా చిత్ర బృందంతో కలిసి సాధారణ వ్యక్తిలా రోడ్లపై తిరిగారు. దాదాపు అరగంట పాటు అక్కడి స్థానికులతో ముచ్చటిస్తూ సందడి చేశారు. ఈ క్రమంలో ఓ చిరు వ్యాపారి బండి వద్ద ఆగిన విజయ్ ఆంటోనీ.. స్వయంగా మిర్చి బజ్జీలు తయారు చేశారు.

ఘనంగా మాజీ ఎంపీ చందుపట్ల జంగా రెడ్డి జయంతి వేడుకలు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. నగరంలోని 40వ డివిజన్ ఉర్సు బొడ్రాయి వద్ద గల మాచర్ల నారాయణ స్మారక గ్రంథాలయంలో మాజీ ఎంపీ, బీజేపీ సీనియర్ నాయకులు కీ.శే. చందుపట్ల జంగా రెడ్డి 92వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ సీనియర్ నాయకులు మాచర్ల చిన్నారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో భాగంగా సహజ సిద్ధంగా పుచ్చకాయను కోసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి బీజేపీ సీనియర్ నాయకులు, బీజేపీ రాష్ట్ర సాంస్కృతిక విభాగం కన్వీనర్ కొల్లూరి యోగానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జంగా రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన దేశానికి, పార్టీకి చేసిన సేవలను ఈ సందర్భంగా నాయకులు స్మరించుకున్నారు. అనంతరం వేడుకల్లో పాల్గొన్న వారికి పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. తదుపరి ఉర్సు దర్గా వద్ద అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల దీనదయాళ్, మేకల లింగమూర్తి, రిటైర్డ్ మెడికల్ ఆఫీసర్ సీహెచ్ రాము, ఎలగందుల సుధాకర్, రంగు నారాయణ, దూడం వీరమ్మ, మాటేటి శివ, నాగపూరి రితేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ బాలా నగర వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి పర్వదిన సందర్భంగా

అంగరంగ వైభవంగా సహస్ర దీపోత్సవం, రథోత్సవ వేడుకలు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
కార్తీక పౌర్ణమి సందర్భంగా మంగళవారం ఉదయం శ్రీ బాలా నగర వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో ఆలయం ఉదయం నుశీచి భక్త జన సందోహం నడు మ గో పూజ నిర్వహించారు సాయంత్రం 6-00 గం టల నుండి ఆలయం లో సహస్ర దీపోత్సవం ఆలయం చుట్టూ దీపోత్సవం శ్రీ వెంకటేశ్వర స్వామి సేవా సమితి-2 వారిచేత స్వామి వారి రథోత్సవం కన్నుల పండుగగా అశేష జన వాహిని దివ్య అలంకారణ తో సుప్రభాత సేవా సమితి వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులకు సకల సౌకర్యాలు అందించినట్లు ఆలయ ఈ ఓ కృష్ణ చైర్మన్ పరాశరమ్ శ్రీనివాస చార్యులు తెలిపారు.

శ్రీ భద్రకాళి అమ్మవారి దేవాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా జ్వాలాతోరణం



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. నహి కార్తిక సమ మాసః అంటే 12 మాసాలలో కార్తీకమాసానికి సమాన మైన మాసము మరిఒకటి లేదు. ఈ కార్తీకమాసం లో జరుపబడే శివారాధన వల్ల మనిషి తాను జ్ఞాతజ్ఞతంగా చేసిన పాపముల నుండి విముక్తుడై పరిశుద్ధుడు అవు తాడు ఈశ్వరా విగ్రహా నికి పాత్రుడ వుతాడు మంగళవారం అంటే 24 నవంబర్ 2026 సంవత్సరం మంగళవారం కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని వరంగల్ మహాన గరంలోని భద్రకాళి క్షేత్రంలో స్వయం వ్యక్తమైన తేజ మూర్తి అనగా అగ్ని లింగ క్షేత్రమైన భద్రేశ్వర స్వామి వారికి శైవాగమాన్ని అనుసరించి జపహోమ సురార్చినలు జరపడంతో పాటు జ్వాలాతోరణం నిర్వహించబడింది ఈ జ్వాలా తోరణం నుండి ఐదు సార్లు శంకరుని అమ్మవారిని తీసుకువచ్చాగా భక్తులందరూ కూడా ఈ జ్వాలాతోరణం కింద నుంచి ఒకసారి వెళ్లి తిరిగి వస్తారు తద్వారా మనిషి తాను చేసిన పాపాలన్నీ భస్మమైపోతాయని శాస్త్రాలు చెబుతున్నాయి ఈరోజు వందలాది మంది భక్తులు ఈ జ్వాలాతోరణం లో పాల్గొన్నారు అందరికీ అమ్మవారి అయ్యవారి ప్రసాదం అందజేయడమే కాకుండా జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు శ్రీయుతులు గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, కమటం వేణుగోపాల్, వల్లూరి పవన్ కుమార్, కారెంగుల సురేష్ బాబు చితురాల అంజనీదేవి, రమేష్ చంద్ భంగ్, మాడిశెట్టి సతీష్ పేరాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

గజం ధర ఎంత పలికేనో!

హైదరాబాద్ సిటీ: సంపన్న ప్రాంతంగా పేరొందిన బంజారాహిల్స్ హుడా హైట్స్‌లోని ప్లాట్లను బుధవారం ఆన్‌లైన్‌లో వేలం వేయనున్నారు. ఎమ్మెల్యే కాలనీని ఆనుకొని ఉన్న హుడా హైట్స్ లే అవుట్‌ను 20 ఏళ్ల క్రితం అభివృద్ధి చేశారు. అందులోని మిగిలిన స్థలాలను విక్రయించడానికి గత నెలలో హెచ్ఎండీఏ నోటిఫికేషన్ విడుదల చేసింది. 10,159 చ.గజాల విస్తీర్ణం కలిగిన 8 ప్లాట్లను అమ్మకానికి పెట్టింది. ఒక్కో ప్లాట్ విస్తీర్ణం 900 చ.గజాల నుంచి 1400 చ.గజాల వరకు ఉంది. ఈ ప్లాట్లకు చ.గజానికి కనీస ధరను రూ.2లక్షలుగా హెచ్ఎండీఏ అధికారులు నిర్ణయించారు.
ఎఱ్ఎ3.2.యిజూస్త్రమల్టీపర్పస్ జోన్‌లో ఉన్న ఈ ప్లాట్లకు 40 అడుగుల విస్తీర్ణం కలిగిన రోడ్డు సౌకర్యం ఉన్నది. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ మధ్యలో గల హుడా హైట్స్‌లోని ఈ స్థలాలకు ధర ఏ మేరకు పలుకుతుందనేది ఇప్పుడు ఆసక్తిగా మారింది. అయితే చ.గజం రూ.3 లక్షల నుంచి రూ.4 లక్షల మధ్య పలుకుతుందని, ఈ ప్లాట్ల అమ్మకం ద్వారా రూ.350 కోట్లకు పైగా ఆదాయం సమకూరుతుందని హెచ్ఎండీఏ అధికారులు అంచనా వేస్తున్నారు.

GHMC
GREATER HYDERABAD
MUNICIPAL CORPORATION

డిసెంబర్ 1న నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో వన సమారాధన

చెరుకూరి వారి మామిడి తోటలో వన మహోత్సవం

జిల్లాలోని నాయి బ్రాహ్మణ కుటుంబ సభ్యులు తరలిరావాలి

నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక ఖమ్మం నగర అధ్యక్షులు యలమందల జగదీష్

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 24: నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఐక్య వేదిక ఆధ్వర్యంలో డిసెంబర్ 1న ఖమ్మం లోని చెరుకూరి వారి మామిడి తోటలో వన సమారాధన మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక ఖమ్మం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళ వారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో యలమందల జగదీష్ మాట్లాడు తూ.. ఈ వనమ హోత్సవ వేడుకల్లో జిల్లాలోని నాయీ బ్రాహ్మణ ఉద్యోగులు, వ్యాపారు లు, వృత్తిదారులు, కుల కుటుంబ సభ్యులు, అన్ని మండలాలు, గ్రామాల్లోని నాయీ బ్రాహ్మణ కుటుంబాల వారు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. నాయీ బ్రాహ్మణుల ఆత్మీయ కలయికతో స్నేహాలను, బంధుత్వాలను పంచుకుందామన్నారు. తమ ఐక్యత ను తెలియజేద్దామన్నారు. ఈ వన సమారాధననను ఒక మహా యజ్ఞంలా గా తీసుకుని నాయీ బ్రాహ్మణ ఉద్యోగ యూనియన్లు, ఖమ్మం నగర నాయీ బ్రాహ్మణ పాలక కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వన భోజనాల ద్వారా స్నేహాలను, బంధుత్వాలను, బంధాలను కలుపుకుందామని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో నగర ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాస్, ఉద్యోగుల సంఘం నాయకులు జిడుగు వెంకట రామకృష్ణ, దేవరకొండ సైదులు, రంగారావు , గౌరవ అధ్యక్షులు నంద్యాల రాము, సురభి సైదులు, జిల్లా నాయకులు



నంద్యాల నరసింహ రావు, రావులపాటి శ్రీను, గౌరవ సలహాదారులు దోమకొండ నాగేశ్వరరావు, శ్రీ గాద శ్రీనివాసరావు, సూత్రాల శ్రీనివాసరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీపతి రామనాథం, శ్రీరాముల సైదులు, కొలిపాక రాఘవేంద్రరావు, కోశాధికారి అద్దంకి పాపారావు, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండ్లపల్లి నరేష్, ప్రచార కార్యదర్శి చిట్యాల సైదులు, సహాయ కార్యదర్శి సురభి సందీప్, ఈసీ మెంబర్లు శ్రీ రాముల నాగేశ్వరరావు, స్టీరింగ్ కమిటీ సభ్యులు గరిడేపల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగబద్ధమైన పాలన కోసమే నా పోరాటం

పార్టీల ప్రభావం, ప్రలోభాలకు అతీతమైన స్వతంత్ర అభ్యర్థిగా పోటీ

కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు మళ్లీ ఓట్లు అడిగే నైతిక హక్కు లేదు: నలమాస కృష్ణ గౌడ్



ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 24 : రాజ్యాంగబద్ధమైన పాలన, సామాజిక న్యాయం, పట్టభద్రుల హక్కుల పరిరక్షణే లక్ష్యంగాఖమ్మం--వరంగల్--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు హైకోర్టు న్యాయవాది నలమాస కృష్ణ తెలిపారు. రాజకీయ పార్టీల ప్రభావం, డబ్బు, కుల సమీకరణాలకు అతీతంగా పట్టభద్రుల గొంతుకగా శాసనమండలిలో నిలబడటమే తన లక్ష్యమని పేర్కొన్నారు.మంగళవారం ఖమ్మం నగరంలోని వేదిక ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తనది మూడు దశాబ్దాల ప్రజా ఉద్యమ ప్రస్థానమని, విద్యార్థి ఉద్యమాలు, తెలంగాణ ఉద్యమం, సామా జిక న్యాయ పోరాటాల్లో చురుకుగా పాల్గొన్నానని తెలిపారు. అవినీతి, అక్రమాలు, అన్యాయాలపై పోరాడుతూ అనేక కేసులు ఎదుర్కొన్నానని చెప్పారు.గతంలో ఎమ్మెల్సీలుగా పనిచేసినవారు పట్టభద్రులు, నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎంతవరకు కృషి చేశారో ప్రజలు సమీక్షించుకోవాలని సూచించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు గతంలో ఇచ్చిన ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి తదితర హామీలను అమలు చేయకుండా మళ్లీ ఓట్లు అడగడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఉన్నత విద్యలు అభ్యసించిన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు.ఎన్నికల్లో డబ్బు, కుల బలం, రాజకీయ పలుకుబడికి కాకుండా అభ్యర్థుల వ్యక్తిత్వం, పోరాట పటిమ, ప్రజా సమస్యలపై అవగాహనకు పట్టభద్రులు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో అవినీతి వ్యవస్థీకృతమై సామా న్యులకు లంచం లేకుండా పనులు జరగని పరిస్థి తులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దల అవినీతిని కాపాడేందుకు చిరుద్యోగుల పై దాడి చేస్తున్నారని, ప్రభుత్వ యంత్రాంగంలో వ్యవస్థాగతమైన అవినీతి ఫలాల్లో పెద్దలకు వాటాలు లేవా అని ప్రశ్నించారు.కులవృత్తులు, వెనుకబడిన వర్గాల జీవనాధారాల పరిరక్షణతో పాటు సమసమాజ నిర్మాణానికి పాలకులు కృషి చేయాలని అన్నారు.తనకు రాజకీయ అండదం డలు, ఆర్థిక బలం లేకపోయినా ప్రజా ఉద్యమాల్లో తనతో కలిసి పనిచేసిన మేధావులు, శ్రేయోభి లాషుల ప్రోత్సాహంతో స్వతంత్ర అభ్యర్థిగా ఎన్ని కల బరిలోకి దిగినట్లు వెల్లడించారు.
తెలంగాణ రాష్ట్ర సాధన లో ఏ నినాదాలు డిమాండ్ లు లేవనెత్తామో తెలంగాణ సాధించిన తర్వాత కూడా ఆ నినాదాలు అపరిష్కృతంగా ఉన్నాయి. రాష్ట్ర సాధన ఉద్యమమే మొత్తంగా భారత ప్రభుత్వానికి అంటే రాజ్యానికి వ్యతిరేకంగా తెలంగాణ సమాజం చేసిన తిరుగుబాటు. ఆ తిరుగుబాటులో పాల్గొన్న వాళ్లు చాలా మంది మంత్రులయ్యారు. ప్రజా ప్రతినిధులు అయ్యారు. ముఖ్య మంత్రులు అయ్యారు.
మరి అదే ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన నేను మాత్రం రాజద్రోహం కేసులు ఎదుర్కొంటు న్నాను. కారణం అపరిష్కృతంగా ఉన్న తెలంగాణ ఉద్యమ నినా దాల కోసం పోరాడాను కాబట్టే నామీద కేసులు అయ్యాయి. వాటిని ఉద్యమ స్ఫూర్తి తోనే ఫేస్ చేస్తా ను అన్నారు. రాష్ట్రంలో పట్ట భద్రులు ఎదుర్కొనే సమస్యలు వాటికి పరిష్కారాల విషయంలో అధికార ప్రతిపక్ష సభ్యుల తో బహిరం గ చర్చ కు సిద్ధమని ఖమ్మం చైతన్యవంతమైన పౌర సమాజం అందుకు చొరవ తీసుకోవాలని కృష్ణెగౌడ్ విజ్ఞప్తి చేశారు.
పట్టభద్రుల సమస్యలను శాసనమండలిలో ప్రస్తావి స్తూ, నిరుద్యోగులు, ఉద్యోగుల హక్కుల కోసం నిరంతరం పోరాడతా నని స్పష్టం చేశారు.రాజ్యా ంగ విలువలు, సామాజి క న్యాయం, నిరుద్యోగ యువత భవిష్యత్తు, పట్ట భద్రుల హక్కుల పరిరక్షణ కోసం తనకు మద్దతు ఇవ్వాలని నలమాస కృష్ణ విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకా రులు అర్వ పల్లి విద్యాసాగర్ రావు, గోపా శ్రీనివాస్ గౌడ్, నాయకులు, టి జె ఎఫ్ జిల్లా కార్యదర్శి చిర్రా రవి, కోయ చంద్రమోహన్, సంగమేశ్వరరావు, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

కేయూలో ఎస్ఐ రిక్రూట్ మెంట్ మాక్ టెస్ట్



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. హైదరాబాద్ సమీక్షా ఐఏఎస్ అకాడమీ, కాకతీయ విశ్వవిద్యాలయం అంబేద్కర్ స్టడీ సెంటర్ వారు సంయుక్తంగా ఎస్ఐ రిక్రూట్మెంట్ మోక్ టెస్ట్ నిర్వహించడం జరిగింది.కేయూ దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ సురేష్ లాల్ గారు,కేయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈస నారాయణ, అంబేద్కర్ స్టడీ సెంటర్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ పుల్లా శ్రీనివాస్, సమీక్షా అకాడమీ డైరెక్టర్లు డాక్టర్ కె. వాసు, ఏ. ప్రవీణ్ కుమార్ పరీక్షని ప్రారంభించారు. సుమారు 200 అభ్యర్థులు ఈ పరీక్షకు హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో కేయూ పోలీస్ స్టేషన్ సిఐ రవి కుమార్ పాల్గొని అభ్యర్థులకు సూచనలు చేసి ఎక్కువ మంది అభ్యర్థులు పరీక్ష ఉత్తీర్ణత సాధించి పోలీస్ డిపార్ట్మెంట్ లో జాయిన్ కావాలని ఆకాంక్షించారు.సమీక్షా అకాడమీ వారు అభ్యర్థుల కొరకు 26వ తేదీన మరొక మోక్ టెస్ట్ నిర్వహిస్తామని డైరెక్టర్స్ తెలిపారు. అభ్యర్థులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలి అని సూచించారు.

అన్నప్రసాద సేవలో పాల్గొన్న డీఐఈఓ. 20వ నెల పౌర్ణమి సేవలకు ప్రశంస.





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళ వారం శ్రీ వెంగమాంబ సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న అన్నప్రసాద వితరణ సేవ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి డాక్టర్ జి.శ్రీధర్ సుమన్ పాల్గొన్నారు. వరంగల్ స్టేషన్ రోడ్డులోని ఆకారపు శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి దేవాలయం ఆవరణలో ప్రతీ నెల పౌర్ణమి సందర్భంగా జరుగుతున్న అన్నప్రసాద వితరణ నారాయణ సేవ కార్యక్రమాన్ని ఆయన ప్రశంసించారు. “అన్నదానం మహాదానం” అని పేదల ఆకలి తీర్చడానికి “శ్రీ వెంగమాంబ సేవాసమితి” నిర్వాహకులు దివ్వెల పూర్ణచందర్ చేస్తున్న కృషి అభినందనీయం అని డిఐఈఓ కొనియాడారు. ఈ మహత్తర సేవా కార్యక్రమం విజయవంతం కావడానికి దాతలు భాగస్వాములై తమకు తోచినంత సహకరించాలని శ్రీధర్ సుమన్ కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంగమాంబ సేవాసమితి వ్యవస్థాపకులు, సీనియర్ జర్నలిస్ట్ దివ్వెల పూర్ణచందర్, అర్చకులు లంకా శివకుమార్ శర్మ, వెంగమాంబ సేవాసమితి సభ్యులు, కార్యకర్తలు, అన్నదాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన.

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి దంపతులు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. పరకాల పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ భవానీ కుంకుమేశ్వర స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి,స్వామివారి ఆశీర్వచనాలు అందజేశారు.ఈ సందర్భంగా పరకాల నియోజకవర్గ ప్రజలందరిపై శ్రీ భవానీ కుంకుమేశ్వర స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతో షాలతో ఉండాలని తెలిపారు.

కరుణించమ్మ భవాని మాత

తాండూర్ బషీరాబాద్ 24 నవంబర్ (నీలగిరి వార్త) గోపాల్‌బషీరాబాద్ మండలం దామర్ చేడ్ గ్రామంలో మంగళవారం అంగరంగ వైభవంగా తుల్జా భవానిఎల్లమ్మ తల్లి 6.వ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించిన గ్రామస్తులు కార్తీక మాసం భక్తిశ్రద్ధలతో పూజ నైవేద్యాల తో బోనం ఎత్తుకొని ఊరేగింపుగా గ్రామం మొత్తం భక్త పరవశం మారుమోగింది ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బోయ శ్రీనివాస్ మరియు రాజేందర్ రెడ్డి గ్రామ సర్పంచ్ భారతి శ్రీనివాస్ రెడ్డి గ్రామస్తులు యువకులు మహిళలు క్యాద్గిర సర్పంచ్ జైపాల్ రెడ్డి జీవన్ని సర్పంచ్ రామాని బసప్ప శ్రీనివాస్ రెడ్డి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు డప్పు దరువులతో వేప కోమ్మల సవర్లతో గ్రామమంతా గుడి దగ్గరకు చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు ఆలయం దగ్గర అన్నదానం కార్యక్రమం క్యాద్గిర సర్పంచ్ జైపాల్ రెడ్డి వడ్డించారు ఈరోజు రాత్రి గొందలం భజన కార్యక్రమాలు ఉంటాయి అని ఆలయ కమిటీ చైర్మన్ బోయ శ్రీనివాస్ తెలిపారు

ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా

కల్పించడమే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా లక్ష్యం

పేదల సొంతింటి కల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నెరవేరుతుంది.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై నిర్వహించిన అవగాహన సదస్సులో వరంగల్ ఎంపీ కడియం కావ్య తో కలిసి పాల్గొన్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సంగెం మండలం ఆశాలపల్లి క్రాస్ వద్దగల కూచన గార్డెన్స్ యందు సంగెం, గీసుగొండ మండలాలు 15, 16, 17 డివిజన్ల పరిధిలోని సర్పంచులు, రేషన్ డీలర్లకు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై నిర్వహించిన అవగాహన సదస్సులో వరంగల్ పార్లమెంటు సభ్యారాలు కడియం కావ్య తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం 15,16,17 డివిజన్లకు చెందిన నిరుపేదలకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల మంజూరీ పత్రాలను పంపిణీ చేశారు. అనంతరం దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుకు శ్రీకారం చుట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంలో ప్రతి కుటుంబం నుండి పేరు నమోదు చేసుకోవాలని కోరారు. ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని ప్రారంభించామని తెలిపారు.ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం, ఆర్థిక భద్రత, గృహ నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా ముందుకు సాగుతోందని తెలిపారు.అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు.పేద ప్రజల సొంతింటి కల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నెరవేరుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని,గత ప్రభుత్వ పాలకుల నిర్వాహకం వల్ల ధనిక రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని అన్నారు.

నర్సంపేట ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయంలో అత్యధికంగా భక్తుల అయ్యప్ప దీక్ష.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
స్థానిక నర్సంపేట ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఈ ఏడు అత్యధిక శాతం మాలాధారణ దీక్ష చెపట్టిన భాఖజానా సందోహం, మునుపు పదకొండు వందల మంది దాటితే ఈ సారి కార్తీక పౌర్ణమి రోజున సుమారు 250 మంది భక్తులు అయ్యప్ప దీక్ష మాలాధారణ వేసుకున్నారు సుమారు రెండు వేలకి అయ్యప్ప మాలాధారణ దీక్ష పరులు చేరుకునే అవకాశం ఉందని విశ్వనీయ వర్గాల ద్వారా సమాచారం, మంగళవారం విశేషంగా ఆలయంలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం తొ పాటు మూడు వేల మంది భక్తులు పైగా మణికండుడిని దర్శించుకొని, మహిళలు కార్తీక దీప వత్తులు భక్తి వెలిగించారు, దీప దానం అర్చకులకి చేసి నారు, ఆలయ కమిటీ వారు పెద్ద ఎత్తున అందరికి సరిపడ భోజన ఏర్పాటు చేశారు.కార్తీక పూర్ణమి చంద్రుడి కాంతవేల రాత్రి ఆలయంలో మహిళలు దీప వత్తులు కాల్చి మొక్కులు అప్పాజెప్పారు, ఆకాశ దీపం చూసి అందరూసంకల్పం తొ పూజల్లో పాల్గొన్నారు

భక్తుల సేవలో ‘డాక్టర్’ ఇఎల్వి భాస్కర్!

చిల్లపురం జాతరలో ఉచిత వైద్య శిబిరం.. అత్యవసర సేవలకు అంబులెన్స్ ఏర్పాటు

ఆలయ అభివృద్ధికి రూ.25,116 విరాళం



గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి,నవంబర్ 24:ఆధ్యాత్మిక సేవతో పాటు సామాజిక సేవలోనూ తనదైన ముద్ర వేస్తున్నారు ఇఎల్వి భాస్కర్. భక్తుల ఆరోగ్య భద్రతకు పెద్దపీట వేస్తూ చిల్లపురం జాతరలో ఉచిత వైద్య శిబిరం, అత్యవసర సేవల కోసం అంబులెన్స్ ఏర్పాటు చేసి సేవాభావాన్ని చాటుకున్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని చిల్లపురం గుట్టపై కొలువుదీరిన శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర మహోత్సవంలో మంగళవారం ఇఎల్వి భాస్కర్ తన టీం సభ్యులతో కలిసి పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. బ్రహ్మశ్రీ పాల పవన్ శర్మ మంత్రోచ్ఛారణల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు.జాతరకు పెద్ద సంఖ్యలో తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఇఎల్వి భాస్కర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ వైద్య సేవలు అందించేందుకు ఉచిత అంబులెన్స్‌ను అందుబాటులో ఉంచారు. భక్తుల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా ఈ ఏర్పాట్లు చేపట్టడం పలువురి ప్రశంసలు అందుకుంది.
అనంతరం శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కోసం ఆలయ కమిటీ సభ్యులకు రూ.25,116 విరాళంగా అందజేశారు. ఆలయ అభివృద్ధికి భవిష్యత్తులోనూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని భాస్కర్ హామీ ఇచ్చారు.ఒకవైపు భక్తులకు వైద్య సేవలు అందిస్తూ.. మరోవైపు ఆలయ అభివృద్ధికి ఆర్థిక సహాయం అందించడం పట్ల ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీం డైరెక్టర్ అశోక్, గ్రామ సర్పంచ్, ఇఎల్వి టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విశ్వజ్ఞ బ్రహ్మ స్వర్ణకార సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు ప్రహ్లాద చారి ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం ను ప్రమాణ స్వీకారం చేయించారు. విశ్వజ్ఞ బ్రాహ్మ స్వర్ణ సంఘం అధ్యక్షులుగా చేపూరి వెంకటస్వామి చారి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్. బ్రహ్మం చారి, ప్రధాన కార్యదర్శి ఎల్.ఉపేష్ చారి, కోశాధికారి పీర్కోజి శ్రీనివాస్ చారి, ఉపాధ్యక్షులుగా కె.వి. ప్రసాద్ చారి, తాటి ప్రసాద్ చారి సహాయ కార్యదర్శిలుగా గరిపల్లి సంతోష్,యాదారంసంతోష్, అమ్మల సూర్య మోహన్, రామోజీ రవి ప్రసాద్ కార్యవర్గ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం.రాఘువులు చారి, వంగళ శ్రీనివాస్ చారి, ఏనగుర్తి చంద్రశేఖర్ చారి, బస్వపురం బ్రహ్మం చారి, వై. బ్రహ్మం చారి, తలమడ్ల రాజమౌళి చారి, ఎం. ప్రభాకర్ చారి, రామోజీ రవి చారి, సేపూరి ప్రసాద్ చారి, ఏ.ఎం.శ్రీనివాస్ చారి, ఎల్. ఈశ్వర్ చారి మరియు సభ్యులు పాల్గొన్నారు.

గోగువారిగూడెంలో అంగరంగ వైభవంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

రంగురంగుల విద్యుత్ దీపాల వెలుగుల్లో విరాజిల్లిన దుర్గాంబ అమ్మవారి ఆలయం



నీలగిరి వార్త /నవంబర్ 24/ నల్గొండ జిల్లా ప్రతినిధి: శంకర్
మిర్యాలగూడ మండలం గోగువారిగూడెం గ్రామంలో కార్తీక పౌర్ణమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గాంబ అమ్మవారి ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించడంతో ఆలయం దేదీప్యమానంగా వెలిగిపోయింది.కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు ఆలయానికి చేరుకుని దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీపాల వెలుగులతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మైలపల్లి వెంకటేశ్వర్లు, గ్రామ ప్రజలు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బాసర సరస్వతి సన్నిధి లో ఘనంగా రుద్ర హోమం మరియు సాంస్కృతిక కార్యక్రమాలు





బాసర నవంబర్ 24:(నీలగిరి వార్త):శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి ఆధ్వర్యంలో బాసర క్షేత్రంలోని జ్ఞాన సరస్వతి దేవాలయ సమీపంలో గల శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమ ము కోటి పార్థివశివలింగ శ్రీ మేధా దక్షిణామూర్తి సహిత ద్వాదశ జ్యోతిర్లింగమందిర మాసోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు, ఆధ్యాత్మిక, ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.

సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా హైదరాబాద్ వాస్తవ్యులు లహరి నృత్య నికేతన్ నృత్య అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పి పి ఝాన్సీ రామ్ ప్రియ శిష్యులు డాక్టర్ మనస్విత మరియు కనరాజ్ సాన్వి ఆధ్వర్యంలో 21 మంది కళాకారులతో చేసిన నృత్యము ప్రేక్షకులకు ఆకట్టుకున్నది. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు శివశ్రీ నిర్మల అంబికానాధశర్మ నాట్య గురువు కు ఉత్తమ సాంస్కృతిక నాట్య సేవా పురస్కారం అందజేశారు. మరియు కళాకారులకు అభినందిస్తూ ప్రశంసా పత్రములను అందజేసినారు. అక్షర కౌముది సాంస్కృతిక ధార్మిక సంస్థ కార్యదర్శి శ్రీమతి మూర్తి శ్రీదేవి నిత్య కళార్చన కార్యక్రమానికి వ్యాఖ్యాతగా నిలిచి కార్యక్రమాన్ని జయప్రదం చేసినారు .దేవాలయ అభివృద్ధికి తోడ్పడుతున్న శాశ్వత నిత్య పూజ మరియు మాసోత్సవ నిర్వహణ కమిటీ సభ్యులు పడకంటి శ్రీనివాస్ ,లక్ష్మీ నరసయ్య ,పురం నాగరాజు, హేమంత్ ,పుల్లూరి గోపాల కృష్ణమూర్తి, రవి రాజు, రాజేష్ ,తాటికొండ వీరయ్య ,శ్రీనివాస్ ,శివరామకృష్ణ తదితరులకు వ్యవస్థాపక అధ్యక్షులు శివశ్రీ నిర్మల అంబికానాధ శర్మ అధ్యక్షులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు .

సైబరాబాద్ మూవ్స్--2026 ఏర్పాట్లను పరిశీలించిన ఉన్నతాధికారులు



శేరిలింగంపల్లి నీలగిరి వార్త: పట్టణ రవాణా వ్యవస్థను మెరుగుపరచడం, రహదారి భద్రత, పర్యావరణహిత రవాణా విధానాలను ప్రోత్సహించే లక్ష్యంతో నవంబర్ 26 నుంచి 28 వరకు రాయదుర్గంలోని టీ-హబ్‌లో నిర్వహించనున్న సైబరాబాద్ మూవ్స్--2026 కార్యక్రమ ఏర్పాట్లను సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్. రమేష్ , ఎస్సీఎస్సీ ప్రతినిధులు, ట్రాఫిక్ పోలీస్ అధికారులు సంయుక్తంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ, వివిధ శాఖల మధ్య సమన్వయం, అవసరమైన మౌలిక సదుపాయాలపై సమీక్షించారు. మూడు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో పట్టణ రవాణా, స్మార్ట్ మొబిలిటీ, సురక్షిత రహదారులు, పర్యావరణహిత రవాణా అంశాలపై నిపుణులు, వివిధ రంగాల ప్రతినిధులు చర్చించనున్నారు.వినూత్న ఆలోచనలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సైబరాబాద్‌లో భవిష్యత్తు రవాణా వ్యవస్థను మరింత మెరుగుపరచడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు.

అంబర్నగర్ మార్కండేయ దేవాలయం లో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు



హైద్రాబాద్ నవంబర్ 24;(నీలగిరి వార్త)కార్తీక పౌర్ణమి సందర్భంగా సికింద్రాబాద్ వారాసిగుడ లోని అంబర్నగర్ మార్కండేయ దేవాలయం లో అంగరంగ వైభవంగా భక్తి శ్రద్ధలతో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు .ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు హరీష్,ఆలయ అర్చకులు ప్రసాద్ పంతులు మాట్లాడు కార్తీక మాసం లో సత్యనారాయణ స్వామి వ్రతాలవల్ల ఎంతో పుణ్యం లభిస్తుందన్నారు.అంబర్నగర్ లోని మార్కండేయ స్వామి దీవాలవై ముఖ ద్వారానిర్మాణం జరుగుతుందని భక్తులు విరాళాలు ఇచ్చి తోడ్పాటు నందించాలని విజ్ఞప్తి చేశారు వివరాలకు 8978815183, 9440238401 నంబర్లను సంప్రదించాలని కోరారు.

మిర్యాలగూడ డయాలసిస్ కేంద్రంలో అక్రమాల ఆరోపణలు!

కొత్త డయాలసిస్ పరికరాలు డస్ట్‌బిన్‌లోనా? దొంగ బయోమెట్రిక్‌లతో అదనపు బిల్లుల దందా?

పాత మిషన్లతోనే రోగులకు వైద్యం.. రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారా?





నీలగిరి వార్త/ మిర్యాలగూడ, నవంబర్ 24: మిర్యాలగూడ ప్రభుత్వ డయాలసిస్ కేంద్రంలో నిర్వహణ తీరుపై పలు తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రాణాపాయ స్థితిలో ఉండే కిడ్నీ వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. కొత్తగా వచ్చిన డయాలసిస్ పరికరాలను సైతం డస్ట్‌బిన్‌లో పడేస్తున్నారనే ఆరోపణలు రోగుల కుటుంబ సభ్యుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి.

దొంగ బయోమెట్రిక్‌లతో అదనపు బిల్లులా?

కేంద్రంలో రోగులు హాజరుకాకపోయినా, వారి పేర్లతో బయోమెట్రిక్ హాజరు నమోదు చేసి, ఇష్టానుసారంగా డిశ్చార్జ్ చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రతి నెలా సుమారు 100 నుంచి 150 వరకు అనుమానాస్పద బయోమెట్రిక్ నమోదులు జరుగుతున్నట్లు సమాచారం. ప్రభుత్వం ఒక్కో డయాలసిస్ సెషన్‌కు సుమారు రూ.1,800 చెల్లిస్తుందని చెబుతున్న నేపథ్యంలో, తప్పుడు హాజరు నమోదులతో ప్రభుత్వ నిధులకు గండి పడుతోందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

స్టాక్ రూమ్ తాళాలు ఇతరుల చేతుల్లోకి?

ఇటీవల స్టాక్ రూమ్ తాళాలను సంబంధిత బాధ్యత కలిగిన సిబ్బంది కాకుండా మరో వ్యక్తి తీసుకెళ్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొత్తగా వచ్చిన వైద్య పరికరాలు, ఇతర సామగ్రి వినియోగంపై కూడా అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కొత్త పరికరాలను డస్ట్‌బిన్‌లో పడేసిన ఘటనపై అధికారులు సమగ్ర విచారణ జరిపించాలని రోగుల బంధువులు కోరుతున్నారు.

పాత మిషన్లతోనే డయాలసిస్.. రోగులకు ఇబ్బందులు!

నాణ్యత లేని లేదా పాత డయాలసిస్ మిషన్లను వినియోగిస్తున్నార?

తెలంగాణ సెంటిమెంట్ పేరుతో ప్రజలను మరోసారి మోసం చేస్తున్న బిఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీలు

కేంద్రం ఏమి ఇచ్చిందని అడిగే నైతికహక్కు కాంగ్రెస్ కు లేదు

కృష్ణా జలాలపై గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు సంతకాలు పెట్టిందో సమాధానం చెప్పాలి

పెద్ద నోట్ల రద్దు వల్లనే నక్సలైట్ ఉద్యమం బలహీనపడింది

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్ర రావు



హైద్రాబాద్ నవంబర్ 24;(నీలగిరి వార్త)తెలంగాణకు 512 టీఎంసీల కృష్ణా జలాలు రావాల్సి ఉండగా, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం 299 టీఎంసీలకు ఎందుకు సంతకాలు పెట్టిందో సమాధానం చెప్పాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్ర రావు డిమాండ్ చేశారు.మంగళవారం పార్టీ రాష్ట్ర కార్యాలయం లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ నీటి సమస్యలపై బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలు తెలంగాణ సెంటిమెంట్ పేరుతో ప్రజలను మరోసారి మోసం చేసే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు.గత బీఆర్ఎస్ సర్కారు.. రాష్ట్రానికి కేంద్రం ఏమి ఇచ్చిందంటూ అబద్ధాల ప్రచారాలు చేశారు.. తీరా ప్రజలు దిమ్మతిరిగేలా తీర్పు ఇచ్చేసరికి కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు పరిమితమ య్యారు, ఇప్పుడు అదే ప్రశ్న అడుగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా అదే గతి పడుతుందని హెచ్చరించారు.

కేంద్రం ఏమి ఇచ్చిందని అడిగే నైతికహక్కు కాంగ్రెస్ కు లేదు

కేంద్రం ఏమి ఇచ్చిందని అడిగే నైతికహక్కు కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదన్నారు.

కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం తెలంగాణకు ఇప్పటివరకు సుమారు 13 లక్షల కోట్ల రూపాయల నిధులు ఇచ్చింది, పేదలకు ఉచిత బియ్యాన్ని కేంద్రమే అందిస్తోంది.

గతంలో 3 గంటలు పట్టే ప్రయాణాన్ని నేడు గంటలోనే పూర్తి చేసేలా మోదీ ప్రభుత్వం?? జాతీయ రహదారులను నిర్మించింది.

కాంగ్రెస్ హయాంలో వరంగల్ కోచ్ ఫ్యాక్టరీని పక్క రాష్ట్రానికి తరలిస్తే, మోదీ ప్రభుత్వం దాన్ని మళ్లీ ప్రారంభించింది. వరంగల్ ఎయిర్‌పోర్ట్‌తో పాటు ఆదిలాబాద్‌లో డిఫెన్స్ ఎయిర్‌పోర్ట్‌ను కూడా కేంద్రం మంజూరు చేసింది.ములుగులో గిరిజన సెంట్రల్ యూనివర్సిటీ, బీబీనగర్‌లో ఎయిమ్స్ (ూ××మీ), జహీరాబాద్‌లో ఇండస్ట్రియల్ కారిడార్ (నిమ్జ్), వరంగల్‌లో పీఎం మిత్ర టెక్స్‌టైల్ పార్క్, 3000 మెగావాట్ల సౌర విద్యుత్ అనుమతులు, రామగుండం ఫర్టిలైజర్ కార్పొరేషన్ పునరుద్ధరణ వంటి ఎన్నో ప్రాజెక్టులను కేంద్రం అందించింది.అసలు రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి కాంగ్రెస్ సర్కారు ఏమి చేసిందో మంత్రులు ముందుగా ప్రజలకు సమాధానం చెప్పాలి.రాష్ట్ర నిధులన్నీ కేవలం కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గానికే వెళ్తున్నాయని స్వయంగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలే ఆరోపిస్తున్నారు.

పెద్ద నోట్ల రద్దు వల్ల నక్సలైట్ ఉద్యమం బలహీనపడిందిపెద్ద నోట్ల రద్దు వల్ల నక్సలైట్ ఉద్యమం బలహీనపడిందని,

ఉగ్రవాదం అణిచివేయబడిందని లొంగిపోయిన నక్సలైట్లే స్వయంగా చెబుతున్నారన్నారు.

బంగారం కొనుగోళ్లు తగ్గించి ఈవీ వాహనాలు వాడాలని ప్రధాని మోదీ గారు సూచించినప్పుడు కాంగ్రెస్ నేతలు ఎగతాళి చేశారు, కానీ ఆ విధానం వల్ల దిగుమతులు తగ్గి దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతమైంది.భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ అని ఐఎంఎఫ్ (ూవీఖీ), వరల్డ్ బ్యాంక్ వంటి అంతర్జాతీయ సంస్థలు చెబుతున్నాయి.

అమెరికాలో భారత ఆర్థిక వ్యవస్థపై రాహుల్ గాంధీ చేసిన విమర్శలకు భిన్నంగా డొనాల్డ్ ట్రంప్ సైతం భారత వృద్ధిని ప్రశంసించారు.

రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారు... కానీ రాబోయే రోజుల్లో తెలంగాణతో పాటు కర్ణాటకలోనూ కాంగ్రెస్ అధికారం కోల్పోతుందని రామచంద్ర రావు జ్యోశ్యం చెప్పారు.

మయూరినగర్ లో వాసవి క్లబ్ వార్షిక సర్వ సభ్య సమావేశం..



శేరిలింగంపల్లి నీలగిరి వార్త .. ఆదివారం రోజున క్లబ్ అధ్యక్షులు వెలిచాల సదానందం అధ్యక్షతన మయూరి నగర్ వాసవి క్లబ్ వార్షిక సర్వసభ్య సమావేశము నిర్వహించబడినది. ఈ సమావేశములో క్లబ్ అధ్యక్షులు వెలిచాల సదానందం మాట్లాడుతూ.. క్లబ్ సభ్యుల సహాయ సహకారాలతో మెంబెర్ షిప్ గ్రోత్, కె సి జి ఎఫ్, వి కె ఎస్ పి ఎన్రోల్మెంట్, క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్స్ నిర్వహణ, పేర్మినెంట్ ప్రోజెక్టుల నిర్వహణ విజయవంతంగా పూర్తి చేసి క్లబ్ ను జిల్లా లోనే అగ్ర స్థానములో ఉంచుటకై తమ కార్య వర్గం కృషి చేసిందని తెలిపారు. కార్యక్రమాల్లో భాగంగా 44 మంది కొత్త సభ్యులను 18 మంది యూనివర్సల్ మెంబర్షిప్ ను, 18 కె సి జి ఎఫ్ లను, 4 వి కె ఎస్ పి లను చేర్పించామని తెలిపారు. ఈ సంవత్సరము ఇప్పటి వరకు 90 క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్స్ ను మరియు పేర్మినెంట్ ప్రోజెక్టు లో భాగంగా జెడ్ పి హెచ్ ఎస్ హైదర్ నగర్ పాఠశాలలో భాగంగా సరస్వతీ దేవి విగ్రహ ప్రతిష్ఠాపన, పాఠశాలకు 15000 రూపాయల మైక్ సెట్ బహూకరించామని తెలిపారు. క్లబ్ ఆధ్వర్యములో మెరిట్ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు, మెరిట్ విద్యార్థులకు ఎడ్యుకేషనల్ కిట్స్, వృద్ధాశ్రమాలలో గ్రోసరీస్ పంపిణి, పేద వారికీ గ్రోసరీస్ పంపిణి, జి హెచ్ ఎం సి పారిశుధ్య కార్మికులకు చీరల పంపిణి, పాఠశాల విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతి ప్రధానం మరియు మొక్కలు నాటడం, పరిసరాల కాలుష్యం గూర్చి అవగాహనా కార్యక్రమం, పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఆగష్టు మాసంలో 9 సేవ కార్యక్రమాలతో ఐ ఎన్ పి విసిట్ ను అత్యంత ఘనంగా నిర్వహించామని తెలిపారు. అనంతరం కార్యదర్శి రామమూర్తి కార్యదర్శి నివేదికను, కోశాధికారి బ్రహ్మ ప్రకాష్ ఆర్ధిక నివేదికను ప్రవేశ పెట్టారు. సభ్యులు కార్యదర్శి నివేదికపై, ఆర్ధిక నివేదికపై చర్చించి ఏకగ్రీవంగా ఆమోదించారు. చివరగా 2027 సంవత్సరానికి అధ్యక్షులుగా చిగుళ్ల పల్లి సుభాష్ గుప్తా , కార్యదర్శిగా అడ్డేపల్లి వెంకట బ్రహ్మ ప్రకాష్ , కోశాధికారిగా అనుముల వెంకట నాగ శేషయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని క్లబ్ సభ్యులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సమావేశములో జిల్లా ఇంచార్జి పచ్చిపులుసు దుర్గ శ్రీనివాస్ రావు , రీజియన్ ఛైర్పర్సన్ బంగారు తిరపన్న , జోన్ చైర్ పర్సన్ బండి కిరణ్ కుమార్ , క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ బచ్చు హరికమల్ , క్లబ్ మాజీ అధ్యక్షులు కాసుల వెంకట నర్సయ్య , క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

యూపీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 26 సీట్లు ఇవ్వడానికి ఓకే: ఎస్పీ ఎంపీ రాజీవ్ రాయ్



న్యూఢిల్లీ, వచ్చే ఉత్తర్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 26 సీట్లు ఇస్తామని సమాజ్‌వాది పార్టీ (ఎస్పీ) ప్రతిపాదనలు చేసిందని ఆ పార్టీ ఎంపీ రాజీవ్ రాయ్ ఈరోజు (మంగళవారం) వెల్లడించారు. యూపీ ఎన్నికల నేపథ్యంలో సీట్ల కేటాయింపుపై కాంగ్రెస్, ఎస్పీ నడుమ వాడివేడిగా చర్చలు సాగుతున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా రాజీవ్ రాయ్ మీడియాతో మాట్లాడారు. 'సీట్ల పంపకంపై చర్చలు సాగుతున్నాయి. మేము కాంగ్రెస్ పార్టీకి 26 సీట్లు కేటాయించాం' అని ఆయన వివరించారు. అయితే సీట్ల సర్దుబాటు ఇంకా ఓ కొలిక్కి రాలేదని సమాచారం.

నిన్న(సోమవారం) న్యూఢిల్లీలో జరిగిన మొదటి విడత చర్చల్లో రెండు పార్టీలూ ఏకాభిప్రాయానికి రాలేదు. దీంతో ఇవాళ రెండో విడత చర్చలు జరగనున్నాయి. కాగా మునుపు తమకు 181 సీట్లు కావాలని డిమాండ్ చేసిన కాంగ్రెస్.. ఇప్పుడు కొంచెం వెనక్కు తగ్గినట్టు తెలుస్తోంది. వంద నుంచి రెండొందల సీట్ల వరకూ ఇస్తే చాలని ఆ పార్టీ అంటోందని మీడియా వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు 26 సీట్లు ఇచ్చేందుకు ఎస్పీ సుముఖత వ్యక్తం చేస్తోందని రాజీవ్ రాయ్ తెలిపారు. రెండో విడత చర్చల అనంతరం సీట్ల కేటాయింపుపై స్పష్టత రానుంది.

లోక్‌సభ ప్రతిపక్షనేతగా రాహుల్ గాంధీ స్థానాన్ని కారణంగా చూపుతూ కాంగ్రెస్ భారీ సంఖ్యలో సీట్లను ఆశిస్తోందని పలువురు విశ్లేషిస్తున్నారు. ఇప్పటికే తమ అభ్యర్థులు బరిలోకి దిగాలనుకుంటున్న నియోజకవర్గాల జాబితాను ఆ పార్టీ రూపొందించింది. కాగా 2017- యూపీ అసెంబ్లీ ఎన్నికల్లో ఈ రెండు పార్టీలూ కలిసి పోటీ చేస్తే ఘోర పరాజయం ఎదురైంది. ఆ ఎన్నికల్లో 107 స్థానాల్లో పోటీ చేసిన కాంగ్రెస్ కేవలం ఏడు సీట్లే గెలుచుకుంది. అఖిలేష్ యాదవ్ నేతృత్వంలోని ఎస్పీ 47 స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. 2022లో విడిగా పోటీ చేసిన ఈ పార్టీలు.. 2027 ఎన్నికల కోసం మళ్లీ జతకట్టాయి. ఈసారి ఎలాగైనా నెగ్గి తీరాలని వ్యూహాలు రచిస్తున్నాయి.

వైసీపీ పాలనలో 20 లక్షల జాబ్ కార్డుల తొలగింపు..

- జగన్‌పై కోటంరెడ్డి ఫైర్



అమరావతి, నవంబర్ 24: గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఉపాధిహామీని నిర్లక్ష్యం చేసి.. అవినీతికి అడ్డాగా మార్చుకున్నారంటూ ఆ పార్టీ నేతలపై నెల్లూరు గ్రామీణ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మండిపడ్డారు. నేడు వైసీపీ అనుకూల మీడియా సాక్షి పేపర్లో కపట ప్రేమ చూపిస్తూ వార్తలు... విడ్డూరం కాదూ? అంటూ వ్యంగ్యంగా అన్నారు. మంగళవారం రాజధాని అమరావతిలో ఆయన మాట్లాడుతూ.. గత ఐదేళ్ల జగన్ పాలనలో రూ.500 కోట్లు ఉపాధి కూలీలకు బకాయిలు పెట్టారని గుర్తు చేశారు. గత ఐదేళ్ల పాలనలో 20 లక్షల జాబ్ కార్డులు తోలగించడం ద్వారా పేదల పొట్టకొట్టారని విమర్శించారు. జాతీయ స్థాయిలో జాబ్‌కార్డుల తొలగింపు 11 శాతం ఉంటే.. ఏపీలో 24.6 శాతం తొలగించారని వివరించారు.నేడు ఉపాధి హామీపై మాట్లాడే నైతిక హక్కు ఉందా? అంటూ ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌ను ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా ఐదేళ్లలో కూలీలు రూ.5 వేల కోట్ల వేతనాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ పాలనలో నరేగా నిధుల దుర్వినియోగంలో ఏపీ మొదటి స్థానంలో ఉందని గుర్తు చేశారు. వైసీపీ పాలనలో దొంగ మస్టర్ల ద్వారా

రూ.1,300 కోట్లు స్వాహా చేశారని చెప్పారు. నేడు ఉపాధి కూలీల సంక్షేమంపై మొసలి కన్నీరు కారుస్తున్నారంటూ వైసీపీ అధినేత వైఎస్ జగన్‌పై ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నిప్పులు చెరిగారు. నివసిస్తున్న అర్హులకు శాశ్వత నివాస హోదా పొందే అవకాశంతుది బహిష్కరణ ఆదేశాలు పదేళ్ల తర్వాత ఆటోమేటిక్‌గా రద్దు చేసే ప్రతిపాదననేర చరిత్ర లేనివారు, పన్నులు చెల్లించిన వారికే అర్హతకుటుంబాలను విడదీయడం సరికాదంటున్న బిల్లు రూపకర్తలుఅక్రమ వలసదారులకు ప్రోత్సాహమంటూ విమర్శిస్తున్న వలస వ్యతిరేక సంఘాలు

జగన్ మళ్లీ 'హే రామ్' అంటూ కొత్త నాటకం

.. బుచ్చి రాంప్రసాద్ ఫైర్

అమరావతి, నవంబర్ 24: రాజకీయ అవసరాల కోసమే వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి మళ్లీ 'హే రామ్' అంటూ కొత్త నాటకం మొదలుపెట్టారని ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్ మండిపడ్డారు. మంగళవారం రాజధాని అమరావతిలో ఆయన మాట్లాడుతూ.. వైసీపీ హయాంలో రామతీర్థం విగ్రహ ధ్వంసం, అంతర్వేది రథం దగ్ధం, వెండి సింహాల చోరీ జరిగినప్పుడు దేవుడు గుర్తుకు రాలేదా? అంటూ వైఎస్ జగన్‌కు చురకలంటించారు.

రాజకీయ లబ్ధి కోసం అవసరాన్ని బట్టి మతాలను వాడుకోవడం జగన్మోహన్ రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య అని అభివర్ణించారు. కాదంబరి గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయ విగ్రహాల తొలగింపుపై వైసీపీ నేతలు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు.

ఆసిమ్ మునీర్‌కు బిగ్ షాక్..





ఇస్లామాబాద్: పాకిస్థాన్‌లో ప్రావిన్సుల పునర్విభజన ప్రతిపాదనకు వ్యతిరేకంగా కరాచీలో వేలాది మంది ఆందోళనకు దిగారు. పాక్ ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ ఆసిమ్ మునీర్‌తో ముడిపడి ఉన్న ఈ సరిహద్దుల మార్పు యత్నాన్ని తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. సింధ్ ప్రావిన్సును విడగొడితే సహించేది లేదని, అవసరమైతే ప్రత్యేక 'సింధుదేశ్' దిశగా పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

నాలుగు సింధీ జాతీయవాద పార్టీల కూటమి అయిన 'జీయ్ సింధ్ రహబర్ కమిటీ' ఆధ్వర్యంలో కరాచీలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. న్యాయవాదులు, పౌర హక్కుల కార్యకర్తలు, సాధారణ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. సింధ్ నుంచి కరాచీని వేరు చేసే కుట్ర జరుగుతోందని, తమ చారిత్రక, సాంస్కృతిక గుర్తింపును దెబ్బతీసే ఏ నిర్ణయాన్నైనా అడ్డుకుంటామని నిరసనకారులు స్పష్టం చేశారు.

ప్రస్తుతం పాకిస్థాన్‌లో పంజాబ్,సింధ్, ఖైబర్ పఖ్తుంఖ్వా, బలూచిస్తాన్ అనే నాలుగు ప్రావిన్సులు ఉన్నాయి. వీటిని 12 నుంచి 15 చిన్న ప్రావిన్సులుగా విభజించే అంశంపై చర్చలు జరుగుతున్నాయి. ప్రణాళికా మంత్రి అహ్సాన్ ఇక్బాల్ కొత్త ప్రావిన్సుల అంశాన్ని ప్రస్తావించగా, 2026 చివరి నాటికి ప్రజాభిప్రాయ సేకరణపై చర్చలు ఒక రూపుకు రావచ్చని రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ వ్యాఖ్యానించారు. అయితే ఈ పునర్విభజనకు సంబంధించిన అధికారిక బ్లూప్రింట్ మాత్రం ఇంకా బహిర్గతం కాలేదు.

'జీయ్ సింధ్ ముత్తాహిదా మహజ్' వంటి జాతీయవాద సంఘాలు పంజాబ్ ప్రావిన్సుపై ఆర్థిక దిగ్బంధనం విధిస్తామని హెచ్చరించాయి. ప్రజాభిప్రాయ సేకరణ పేరుతో ముందుగా తీసుకున్న నిర్ణయాన్ని చట్టబద్ధం చేయడానికి యత్నిస్తున్నాయని ఆరోపించాయి.మరోవైపు, ఈ వివాదం పాక్ రాజకీయాలనూ వేడెక్కించింది. ఫెడరల్ ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్న పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ అధినేత బిలావల్ భుట్టో జర్దారీ సైతం సింధ్ బలవంతపు విభజనను తీవ్రంగా తప్పుబట్టారు. రాజ్యాంగబద్ధ ప్రక్రియలు, ప్రజాభిప్రాయం లేకుండా బలవంతంగా ప్రావిన్సును విడదీస్తే సమాజంలో తీవ్ర విభేదాలు తలెత్తి, పరిస్థితి చేయిదాటి రక్తపాతానికి దారితీయవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు. కాగా, నవంబర్ 29న మరో భారీ నిరసన కార్యక్రమానికి జాతీయవాద సంఘాలు పిలుపునిచ్చాయి.

'నిరుద్యోగ యువతను నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం'

- అమలకు నోచుకోని జాబ్ క్యాలెండర్
-- ఉద్యోగార్డులు, విశ్రాంత ఉద్యోగులతో రాకేశ్‌రెడ్డి ముఖాముఖి చర్చ
-- కోదాడ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌తో కలిసి విస్తృత పర్యటన



కోదాడ, నవంబర్ 24 : వరంగల్- ఖమ్మం- నల్లగొండ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కోదాడ పట్టణంలో మంగళవారం ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విస్తృత ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కె ఆర్ ఆర్ కళాశాల మైదానాల్లో మార్నింగ్ వాక్ చేస్తున్న పట్టభద్రులను, యువకులను కలిసి మద్దతు కోరారు. దీంతోపాటు పలు కూడళ్లలో ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను తెలుసుకుంటూ బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. అనంతరం పట్టణంలోని గ్రంథాలయాన్ని సందర్శించి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ యువకులతో ప్రత్యేకంగా ముఖాముఖి నిర్వహించారు. వారి విద్యా, ఉద్యోగ సంబంధిత సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్లు, నియామక ప్రక్రియ, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ తదితర అంశాలపై యువతతో చర్చించారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విద్యార్థులు, నిరుద్యోగుల సంక్షేమానికి సమచిత ప్రాధాన్యత ఇచ్చిన విషయాన్ని గుర్తు చేస్తూ యువతకు అండగా ఉంటామన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో చదువుకుంటున్న నిరుద్యోగ యువతకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేసి వారి భవిష్యత్‌కు తమ వంతు సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు. తదనంతరం విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో సంఘ ప్రతినిధులను సభ్యులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జీవితాంతం ప్రభుత్వానికి, ప్రజలకు సేవలందించిన విశ్రాంత ఉద్యోగులు ఉద్యోగ విరమణ అనంతరం కూడా అనేక ఆర్థిక, ఆరోగ్యపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పీఆర్సీ అమలు, డీఏ బకాయిల చెల్లింపు, రిటైర్మెంట్ ప్రయోజనాలు, వైద్య ఆరోగ్య పథకం, పాత పెన్షన్ విధానం వంటి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెన్షనర్ల సంక్షేమం ప్రభుత్వ బాధ్యత అని, వారి న్యాయమైన డిమాండ్ల సాధనకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

అనంతరం రాకేశ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికల్లో నిరుద్యోగ యువతకు ఉద్యోగులకు అలవికాని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చి నేడు మొండి చేయి చూపిందని విమర్శించారు. మూడేళ్లు గడుస్తున్నప్పటికీ హామీల అమలులో తీవ్ర జాప్యం జరుగుతోందని ఆరోపించారు. యువతకు ప్రకటించిన యూత్ డిక్లరేషన్‌లోని హామీలు అమలుకు నోచుకోలేదని, ఉద్యోగాల కోసం నిరుద్యోగులు ఎదురు చూస్తున్నారన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నోటిఫికేషన్లు జారీ చేసి ఎంపిక చేసిన ఉద్యోగులకు నియామక పత్రాలు అందజేయడం తప్ప ఒరగ పెట్టింది ఏమీ లేదని విమర్శించారు. ఇప్పటివరకు జాబ్ క్యాలెండర్ పూసే లేదన్నారు. తనకు మద్దతు ఇచ్చి గెలిపిస్తే నిరుద్యోగ యువత, విశ్రాంతి ఉద్యోగుల సమస్యలపై శాసనమండలిలో గళం విప్పి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

అమెరికాలో వలసదారులకు గ్రీన్ కార్డు అవకాశం?.. డెమోక్రాట్ల కొత్త బిల్లు..



అమెరికా,

అమెరికాలో బహిష్కరణ (డిపోర్టేషన్) ఆదేశాలు ఎదుర్కొంటున్న లక్షలాది మంది వలసదారులు ఊరటనిచ్చేలా డెమోక్రటిక్ పార్టీ సిద్ధమైంది. దశాబ్దాలుగా ఉంటున్న వలసదారులకు శాశ్వత నివాస (గ్రీన్ కార్డు) అర్హత కల్పించే దిశగా డెమోక్రటిక్ పార్టీ చట్టసభ సభ్యులు కీలక అడుగు వేశారు. కాలిఫోర్నియాకు చెందిన డెమోక్రటిక్ ప్రతినిధులు లతీఫా సైమన్, జో లోఫ్‌గ్రెన్, జాన్ గరమెండి, జువాన్ వర్గాస్ కలిసి నవంబర్ 19న అమెరికా ప్రతినిధుల సభలో 'ప్రొటెక్ట్ అవర్ నైబర్స్ యాక్ట్' (రాతీశేవష్ రాబతీ చీవఅస్త్రష్ట్రఎశీతీం రూష్ - న.=. 11120) పేరుతో బిల్లును ప్రవేశపెట్టారు.

రాష్ట్రవ్యాప్తంగా వేర్వేరు రోడ్డు ప్రమాదాలు.. సీఎం చంద్రబాబుఅధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగం వలసదారుల బహిష్కరణ చర్యలను తీవ్రతరం చేస్తున్న నేపథ్యంలో ఈ బిల్లు ప్రాధాన్యం సంతరించుకుంది. ఇటీవల కాలిఫోర్నియాలో 30 ఏళ్లకు పైగా నివసించిన 73 ఏళ్ల భారతీయ మూలాలున్న వృద్ధురాలు హర్జిత్ కౌర్‌ను ఇమ్మిగ్రేషన్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆమెను భారత్‌కు పంపించడం స్థానికంగా సంచలనం సృష్టించింది. హర్జిత్ కౌర్ ఘటన ఈ బిల్లు రూపకల్పనకు ప్రధాన ప్రేరణగా నిలిచింది. అమెరికా ఇమ్మిగ్రేషన్ కౌన్సిల్ అంచనా ప్రకారం.. బహిష్కరణ ఆదేశాలు ఉన్న సుమారు 11.9 లక్షల మంది ప్రస్తుతం అమెరికాలో కుటుంబాలతో కలిసి నివసిస్తున్నారు. ప్రస్తుతం అమెరికా చట్టాల ప్రకారం ఒకసారి తుది బహిష్కరణ ఆదేశాలు జారీ అయితే వాటికి కాలపరిమితి ఉండదు. అయితే, ఈ కొత్త బిల్లు ప్రకారం అర్హులైన వలసదారుల విషయంలో ఆదేశాలు పదేళ్ల తర్వాత వాటంతటవే రద్దవుతాయి. ఆ తర్వాత వారు గ్రీన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.

అర్హత నిబంధనలు:

ఈ ప్రయోజనం అందరికీ కాకుండా కఠిన నిబంధనలు పాటించిన వారికే వర్తిస్తుంది:

తుది బహిష్కరణ ఆదేశాలు జారీ అయిన తర్వాత కనీసం 10 ఏళ్ల పాటు అమెరికాలోనే నివసించి ఉండాలి.

ఇమ్మిగ్రేషన్ చట్టంలోని నిర్దిష్ట ఉల్లంఘనల కింద మాత్రమే బహిష్కరణ ఆదేశాలు పొంది ఉండాలి.

అధికారుల పర్యవేక్షణ లేదా షరతులతో కూడిన నిబంధనలను ఉల్లంఘించకుండా, తప్పించుకు తిరగకుండా ఉండాలి.

ఎలాంటి నేర చరిత్ర గానీ, దేశ భద్రతకు ముప్పు కలిగించే అంశాలు గానీ ఉండకూడదు.

దరఖాస్తుదారులు తమ తాజా ఫెడరల్ ఆదాయపు పన్ను రిటర్నుల (×అఎశీఎవ ఝఞ =ఐబతీఅం) ధ్రువీకరించిన ప్రతిని సమర్పించాలి.

ఎలాంటి నేర చరిత్ర లేకుండా పన్నులు చెల్లిస్తూ సమాజంలో భాగమైన వారిని కుటుంబాల నుంచి వేరు చేయడం సరికాదని డెమోక్రటిక్ సభ్యులు పేర్కొన్నారు. మరోవైపు, చట్టాన్ని ఉల్లంఘించి దేశంలో ఉండిపోయిన వారికి ఇది బహుమతి ఇచ్చినట్లు అవుతుందని వలస వ్యతిరేక సంఘాలు ఈ బిల్లును విమర్శిస్తున్నాయి.

సారొచ్చారు.. బంగారాన్ని పెంచారు!



అంతర్జాతీయ ఆర్థిక మార్కెట్లలో వేగంగా మారుతున్న పరిణామాలు పసిడి ధరలకు కొత్త ఊపునిచ్చాయి. ఇటీవల టెక్నాలజీ షేర్లలో నెలకొన్న భారీ అమ్మకాల ఒత్తిడి కారణంగా కుదేలైన బంగారం మార్కెట్ తాజాగా వరుసగా రెండో రోజూ లాభాల్లోకి దూసుకెళ్లింది. ప్రముఖ చిప్ తయారీ దిగ్గజం ఎన్విడియా అధ్యక్షుడు, సీఈఓగా జెన్సన్ హువాంగ్ తిరిగి బాధ్యతలు చేపట్టడం ప్రపంచ ఈక్విటీ మార్కెట్లలో ఉత్సాహాన్ని నింపింది. ఆ సానుకూల సంకేతాలు బులియన్ మార్కెట్‌కూ ఊతమిచ్చాయి.

టెక్ పునరుజ్జీవం.. బంగారానికి అండ

నవంబర్ 12న రాజీనామా చేసిన జెన్సన్ హువాంగ్‌ను అమెరికా ప్రభుత్వ ఉన్నతస్థాయి అధికారుల సంప్రదింపుల అనంతరం నవంబర్ 23న ఎన్విడియా బోర్డు ఏకగ్రీవంగా తిరిగి సీఈఓగా నియమించింది. తాత్కాలిక సీఈఓ కోలెట్ క్రెస్ స్థానంలో ఆయన మళ్లీ పగ్గాలు చేపట్టడంతో టెక్ రంగంపై ఇన్వెస్టర్ల విశ్వాసం నెలకొంది. సాధారణంగా స్టాక్ మార్కెట్లు భారీగా పతనమైనప్పుడు ఇన్వెస్టర్లు తమ మార్జిన్ చెల్లింపుల కోసం లాభాల్లో ఉన్న బంగారాన్ని విక్రయించి నగదు సమకూర్చుకుంటారు. ఇప్పుడు టెక్ షేర్లు కోలుకోవడంతో పసిడిపై ఆ తరహా అత్యవసర అమ్మకాల ఒత్తిడి తగ్గి ధరలు తిరిగి పుంజుకున్నాయని నిపుణులు చెబుతున్నారు.

ఎంసీఎక్స్‌లో 2.24 శాతం జంప్

అంతర్జాతీయ మార్కెట్ల ప్రభావం దేశీయ ఫ్యూచర్స్ మార్కెట్‌పైనా స్పష్టంగా కనిపించింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్) అధికారిక గణాంకాల ప్రకారం, నవంబర్ 23న డిసెంబర్ 4, 2026 గడువు గల 10 గ్రాముల గోల్డ్ ఫ్యూచర్స్ ధర రూ.2,726 (2.24 శాతం) పెరిగి రూ.1,24,504 వద్ద స్థిరపడింది. అంతకుముందు ముగింపు ధర రూ.1,21,778గా ఉంది. అయితే, స్థానిక పన్నులు, రూపాయి మారకం విలువ, జీఎస్‌టీ, తయారీ ఛార్జీల కారణంగా ఎంసీఎక్స్ ధరలకు, రిటైల్ ఆభరణాల ధరలకు మధ్య వ్యత్యాసం ఉంటుందని మార్కెట్ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.

ఫెడరల్ రిజర్వ్ వైఖరే కీలకం

ప్రస్తుత ర్యాలీ దీర్ఘకాలికమా లేక తాత్కాలికమా అన్నది అమెరికా ఫెడరల్ రిజర్వ్ విధానాలపై ఆధారపడి ఉంది. ద్రవ్యోల్బణాన్ని 2 శాతానికి కట్టడి చేసే లక్ష్యంతో సెప్టెంబర్ 16, 2026న ఫెడ్ వడ్డీ రేట్లను 3.75--4 శాతానికి పెంచింది. నవంబర్ 23న న్యూయార్క్ ఫెడ్ అధ్యక్షుడు జాన్ విలియమ్స్ మాట్లాడుతూ.. ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చే వరకు అప్రమత్తత అవసరమని పేర్కొన్నారు. వడ్డీ రేట్లు అధికంగా ఉంటే బాండ్లపై ఆకర్షణ పెరిగి, వడ్డీ ఆదాయం లేని బంగారంపై ఒత్తిడి పెరిగే ప్రమాదముంది. కాబట్టి, రానున్న రోజుల్లో డాలర్ సూచీ, బాండ్ ఈల్డ్స్ కదలికలే పసిడి గమనాన్ని నిర్దేశించనున్నాయి.

టీసీఎస్ ఉద్యోగం వదిలి రూ. 11వేలతో మొదలై రూ. 40 లక్షలు దాకా



జెన్‌ప్యాక్ట్ టీసీఎస్ యాక్సెంచర్ వంటి దిగ్గజ కంపెనీలలో పనిచేసిన అనుభవం. కార్పొరేట్ ఫైనాన్స్ అనలిస్ట్‌గా ఎంతో విజ్ఞానం. సౌకర్యవంతమైన జీతం. జీవితం. అయినా స్వతంత్రంగా జీవిస్తూ, ఆర్థిక ఉన్నతిని సాధించాలనే కోరిక బాగా ఉండేది. ఎట్టకేలకు 2023లో ఆమె కల ఫలించింది. అలా కార్పొరేట్ ఉద్యోగాన్ని వదిలిపెట్టి 'బోహోలెట్' (దీశీష్ట్రశీశ్రీవ్వ) అనే సంస్థను ప్రారంభించారు. కేవలం రూ. 11,000 ప్రారంభ పెట్టుబడితో హోం మేడ్ క్యాండిల్స్ వ్యాపారంలో అనూహ్యం విజయం సాధించారు. పదండి శ్రుతి కుందన్ విజయ ప్రస్థానం తెలుసుకుందాం.

కార్పిరేట్ ఉద్యోగం వదిలి వ్యాపారం

శ్రుతి కోల్‌కతాలో పెరిగారు. 2014లో కలకత్తా విశ్వవిద్యాలయం నుండి బీ.కామ్ ఆనర్స్ పూర్తి చేశారు. ఆ తర్వాత పలు పెద్ద కంపెనీలలో ఉద్యోగం చేసి, ప్రొఫెషనల్ మేనేజ్‌మెంట్ మరియు క్లయింట్ డీలింగ్ నైపుణ్యాలను నేర్చుకున్నారు. చిన్నప్పటి నుండే సృజనాత్మక పనులపై ఆమెకు ఆసక్తి ఉండేది. దీనిని గుర్తించిన ఆమె భర్త ప్రణవ్ శ్రీ, సొంతంగా వ్యాపారం ప్రారంభించమని ఆమెను ప్రోత్సహించారు. దాదాపు ఏడేళ్ల పాటు కార్పొరేట్ రంగంలో పనిచేసిన తర్వాత, శ్రుతి కుందన్ 2023లో ఇంటి నుండే 'బోహోలెట్' (దీశీష్ట్రశీశ్రీవ్వ) చేతితో తయారు చేసిన కొవ్వొత్తుల (ష్ట్రుఅఎ-ఝఎవ ఝఅఎశ్రీవం) సంస్థను మొదలు పెట్టారు. ఇంటి వ్యాపారంగా మొదలైన ఇది, క్రమంగా డైరెక్ట్-టు-కన్స్యూమర్ (ణ2జ) బ్రాండ్లు, చిన్న వ్యాపారాలకు సేవలందించే ప్యాకేజింగ్ సంస్థగా రూపాంతరం చెందింది.

శ్రుతి 2017లో జెన్‌ప్యాక్ట్‌లో ప్రాసెస్ అసోసియేట్‌గా కెరీర్ ప్రారంభించి, 2019 వరకు అక్కడ పనిచేశారు. ఆ తర్వాత టీసీఎస్‌లో చేరి, అనంతరం 2022లో యాక్సెంచర్‌లో ఫైనాన్షియల్ అనలిస్ట్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఆ తర్వాత తన భర్త ప్రణవ్ శ్రీ ప్రోత్సాహంతో 2023లో కేవలం రూ. 11 వేల ప్రారంభ పెట్టుబడితో ఇంటి వంటగదిలో రూ. 250 విలువైన మైనంతో 'లడ్డూ కొవ్వొత్తులు' తయారు చేయడంతో ఆమె ప్రయాణం మొదలైంది. మహారాష్ట్రలో గణేష్ చతుర్థి సమయంలో ఆమె తయారు చేసిన మొదటి 100 కొవ్వొత్తులు హాట్ కేకుల్లా అమ్ముడయ్యాయి. దీంతో ఆమె ఆత్మవిశ్వాసం రెట్టింపైంది. క్రమంగా ఆమె కంపెనీ భారీ వేర్‌హౌస్‌గా , ఏటా రూ. 40 లక్షలకు పైగా టర్నోవర్ కలిగిన వ్యాపారంగా ఎదిగింది. కొవ్వొత్తులు అమ్మడంతో పాటు, మార్కెట్‌లో ఉన్న ప్యాకేజింగ్ సమస్యను గుర్తించి ఆమె దీ2దీ (బిజినెస్-టు-బిజినెస్) వ్యాపారాన్ని కూడా నిర్మించారు.

ప్రోస్టేట్ క్యాన్సర్ గుర్తింపు, చికిత్సకు కొత్త మార్గదర్శకాలు..

అమెరికన్ క్యాన్సర్ సొసైటీ ఏం చెప్పింది..?



ప్రోస్టేట్ క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించి, చికిత్స అందించేందుకు అమెరికన్ క్యాన్సర్ సొసైటీ కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. తాజాగా ప్రకటించిన ఈ మార్పుల ప్రకారం.. పురుషులు తమ వయస్సు, కుటుంబ ఆరోగ్య చరిత్ర, క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని బట్టి నిర్దిష్ట వ్యవధుల్లో పరీక్షలు చేయించుకోవాలని సూచించింది. గతంలో, పరీక్షలు అవసరమా కాదా అనే విషయాన్ని వైద్యులతో చర్చించి నిర్ణయించుకోవాలని సూచించేవారు. ఇప్పుడు కొన్ని వయసుల వారికి పరీక్షలు చేయించుకోవాలని స్పష్టంగా సిఫారసు చేస్తున్నారు.

ఏయే వయస్సుల్లో పరీక్షలు చేయించుకోవాలి..?

సాధారణంగా ప్రోస్టేట్ క్యాన్సర్ ముప్పు ఉన్నవారు 50 నుంచి 69 ఏళ్ల మధ్య ప్రతి రెండేళ్లకోసారి పీఎస్ఏ రక్తపరీక్ష చేయించుకోవాలి. ప్రోస్టేట్ గ్రంథి తయారుచేసే ప్రోటీన్‌నే ప్రోస్టేట్ స్పెసిఫిక్ యాంటిజెన్ అంటారు. క్యాన్సర్ లేదా ఇతర సమస్యలు ఉన్నప్పుడు దీని స్థాయులు పెరుగుతాయి. అధిక ముప్పు ఉన్నవారు, ముఖ్యంగా నల్లజాతి పురుషులు, కుటుంబంలో ప్రోస్టేట్ క్యాన్సర్ చరిత్ర ఉన్నవారు 45 నుంచి 69 ఏళ్ల మధ్య ప్రతి ఏడాది పరీక్ష చేయించుకోవాలి. 65 ఏళ్లలోపు కుటుంబ సభ్యుడికి ఈ క్యాన్సర్ ఉన్నా లేదా కుటుంబంలో పలువురికి ఈ వ్యాధి ఉన్నా అధిక ముప్పుగా పరిగణిస్తారు. 65 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ వయసులో ఒక కుటుంబ సభ్యుడికి మాత్రమే క్యాన్సర్ ఉంటే 45 నుంచి 69 ఏళ్ల మధ్య రెండేళ్లకోసారి పరీక్ష చేయించుకోవాలి. 70 నుంచి 74 ఏళ్ల వారు తమ ఆరోగ్యం, జీవనకాలం, వ్యక్తిగత అభిప్రాయాలను బట్టి వైద్యులతో చర్చించి నిర్ణయం తీసుకోవాలి. 74 ఏళ్లు దాటినవారికి పరీక్షలు చేయించుకోవాలని సిఫారసు చేయడం లేదు. అలాగే మలద్వారం ద్వారా వేలితో పరీక్షించే విధానాన్ని ప్రాథమిక నిర్ధారణకు ఉపయోగించవద్దని సూచించారు.

పెరుగుతున్న ఆందోళనలు..

గత దశాబ్దంలో పీఎస్ఏ పరీక్ష వల్ల ప్రోస్టేట్ క్యాన్సర్ మరణాలు, వ్యాధి ఇతర అవయవాలకు వ్యాపించే ప్రమాదం తగ్గుతుందని తెలిపే ఆధారాలు పెరిగాయి. గతంలో ఈ పరీక్ష వల్ల తప్పుడు ఫలితాలు రావడం, ప్రమాదం కలిగించని కణితులకు కూడా చికిత్స చేయాల్సి రావడం వంటి సమస్యలపై ఆందోళనలు ఉండేవి. అయితే వాటిని తగ్గించే వైద్య విధానాలు అభివృద్ధి చెందాయి. కుటుంబంలో తల్లిదండ్రులు, తోబుట్టువులు లేదా పిల్లలకు ఈ క్యాన్సర్ ఉంటే ముప్పు ఎక్కువగా ఉంటుంది. బీఆర్‌సీఏ2 వంటి జన్యు మార్పులు కూడా ప్రమాదాన్ని పెంచుతాయి. నల్లజాతి పురుషులకు తెల్లజాతి పురుషులతో పోలిస్తే ఈ క్యాన్సర్ వచ్చే ముప్పు సుమారు మూడింట రెండొంతులు ఎక్కువగా ఉంటుందని అధ్యయనాలు సూచిస్తున్నాయి.

పీఎస్ఏ పరీక్ష సురక్షితమే..

పీఎస్ఏ పరీక్షపై గతంలో భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ, యూరప్‌లో నిర్వహించిన దీర్ఘకాలిక అధ్యయనంలో ఈ పరీక్ష వల్ల ప్రోస్టేట్ క్యాన్సర్‌తో మరణించే ప్రమాదం 13 శాతం తగ్గినట్లు వెల్లడైంది. ఒక మరణాన్ని నివారించేందుకు సుమారు 500 మందికి పరీక్షలు చేయాల్సి వచ్చింది. అయితే పరీక్షలో స్థాయిలు ఎక్కువగా వస్తే మరిన్ని పరీక్షలు, ఎంఆర్ఐ లేదా కణజాల పరీక్ష అవసరమవుతుంది. కణజాల పరీక్ష వల్ల నొప్పి, రక్తస్రావం, కొన్నిసార్లు ఇన్ఫెక్షన్ వస్తాయి. శస్త్రచికిత్స లేదా రేడియేషన్ చికిత్స వల్ల లైంగిక, మూత్ర విసర్జన, పేగు సంబంధిత సమస్యలు కూడా తలెత్తుతాయి. అందువల్ల పరీక్షల ప్రయోజనాలు, పరిమితులు, ప్రమాదాలను తెలుసుకుని వైద్యుల సలహాతో నిర్ణయం తీసుకోవాలి. పరీక్షలు చేయించుకోకపోతే క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తించే అవకాశాన్ని కోల్పోయే ప్రమాదం ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

భారత వైద్య రంగంలో అరుదైన ఘనత..

। భారత వైద్యరంగంలో అరుదైన ఘనత నమోదైంది. ఢిల్లీలోని అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్) వైద్యులు తల్లి గర్భంలోనే ఉన్న శిశువుకు వెన్నెముక సంబంధిత లోపాన్ని సరిచేసేందుకు దేశంలోనే తొలిసారిగా ఓపెన్ ఫీటల్ సర్జరీ నిర్వహించారు. 25 వారాల గర్భధారణ సమయంలో నవంబర్ 12న ఈ శస్త్రచికిత్స చేపట్టారు. సుమారు ఆరు గంటలపాటు కొనసాగిన ఈ ప్రక్రియలో 30 మందికి పైగా వైద్యులు, నర్సులు వివిధ విభాగాల నుంచి పాల్గొన్నారు. శస్త్రచికిత్సకు ముందు ఐదు వారాలకు పైగా శిశువు ఆరోగ్య పరీక్షలు, స్కానింగ్, తల్లిదండ్రులకు కౌన్సెలింగ్, శస్త్రచికిత్సకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. పుట్టిన తర్వాత చికిత్స చేసే బదులు గర్భంలో ఉండగానే లోపాన్ని సరిచేయడం ద్వారా శిశువు నాడీవ్యవస్థకు మరింత నష్టం జరగకుండా అడ్డుకోవడమే ఈ ప్రక్రియ ప్రధాన ఉద్దేశం.

అసలు సమస్య ఏమిటి..?

శిశువుకు ఉన్న సమస్యను లంబోసాక్రల్ మైలోమెనింగోసీల్ అంటారు. ఇది స్పైనా బైఫిడా అనే పుట్టుకతో వచ్చే లోపంలో అత్యంత తీవ్రమైన రూపం. గర్భధారణ ప్రారంభ దశలో మెదడు, వెన్నెముకగా అభివృద్ధి చెందే నాడీ నాళం పూర్తిగా మూసుకోకపోవడం వల్ల ఈ సమస్య ఏర్పడుతుంది. దీంతో వెన్నెముకలో రంధ్రం ఏర్పడి వెన్నెముక, దాని చుట్టూ ఉండే పొరలు బయటకు పొడుచుకొస్తాయి. దీనివల్ల నరాలు దెబ్బతిని కాళ్ల కదలికలు, మూత్ర విసర్జన, మల విసర్జన నియంత్రణపై ప్రభావం పడుతుంది. మెదడులో ద్రవం పేరుకుపోయే హైడ్రోసెఫాలస్ సమస్య కూడా వస్తుంది. సాధారణంగా శిశువు పుట్టిన తర్వాత ఈ లోపానికి శస్త్రచికిత్స చేస్తారు. అయితే గర్భంలోనే మరింత నష్టం జరగకుండా ముందుగానే సరిచేయడం ఈ చికిత్స లక్ష్యం.

శస్త్ర చికిత్స ఎలా చేశారు..?

ఈ శస్త్రచికిత్సలో తల్లి పొత్తికడుపు, గర్భాశయానికి కోత పెట్టి శిశువు ప్రభావితమైన వెన్నెముక భాగాన్ని బయటకు కనిపించేలా చేస్తారు. శిశువును గర్భం నుంచి బయటకు తీయకుండానే ప్రత్యేక పరికరాలు, సూక్ష్మదర్శిని సహాయంతో వెన్నెముకలోని లోపాన్ని సరిచేస్తారు. అనంతరం గర్భాశయం, పొత్తికడుపు కోతలను మూసివేస్తారు. ఎయిమ్స్ వైద్యుల ప్రకారం, శస్త్రచికిత్స అనంతరం తల్లి, శిశువు పరిస్థితి నిలకడగా ఉంది. అయితే ప్రసవం జరిగే వరకు, ఆ తర్వాత కూడా నిరంతర పర్యవేక్షణ అవసరం. ఈ చికిత్స లోపాన్ని పూర్తిగా తొలగిస్తుందని లేదా శిశువుకు ఎలాంటి నరాల సమస్యలు ఉండవని హామీ ఇవ్వదు. మరింత నష్టం జరగకుండా పరిమితం చేయడమే దీని ఉద్దేశం. అమెరికాలో నిర్వహించిన అధ్యయనాల్లో గర్భంలోనే శస్త్రచికిత్స చేయించుకున్న పిల్లలకు పుట్టిన తర్వాత చికిత్స పొందిన వారితో పోలిస్తే కొన్ని నాడీ సంబంధిత ప్రయోజనాలు కనిపించాయి.



ఫోలిక్ యాసిడ్‌తో ఇలాంటి సమస్యలు రావు..

అయితే గర్భంలో శస్త్రచికిత్స చేయడం తల్లికి, శిశువుకు కొన్ని ప్రమాదాలను కలిగిస్తుంది. ముఖ్యంగా నెలలు నిండకముందే ప్రసవం కావడం, ఉమ్మనీరు ముందుగానే బయటకు రావడం, రక్తస్రావం, ఇన్ఫెక్షన్ వంటి సమస్యలు తలెత్తుతాయి. అందువల్ల ప్రతి గర్భిణికి ఈ చికిత్స అనుకూలం కాదు. నిపుణుల బృందం పూర్తి పరీక్షలు నిర్వహించి తగిన కేసులను మాత్రమే ఎంపిక చేయాలి. ఎయిమ్స్‌లో ఈ శస్త్రచికిత్సను ప్రభుత్వ జననీ శిశు సురక్ష కార్యక్రమం కింద ఉచితంగా నిర్వహించడం విశేషం. మరోవైపు, ఇటువంటి నాడీ నాళ లోపాలను నివారించేందుకు గర్భం దాల్చాలని ప్రణాళిక వేసుకునే మహిళలు రోజూ 400 మైక్రోగ్రాముల ఫోలిక్ యాసిడ్ తీసుకోవాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచిస్తోంది.



గాలి కాలుష్యం వల్ల కూడా గుండె జబ్బులు, మధుమేహం.. జాగ్రత్తలు పాటించాలంటున్న నిపుణులు..

దేశంలో గుండె జబ్బులు, మధుమేహం, ఊపిరితిత్తుల వ్యాధులు వంటి దీర్ఘకాలిక అనారోగ్య సమస్యల నివారణ గురించి చర్చించినప్పుడు ఉప్పు, చక్కెర, పొగాకు వినియోగం, వ్యాయామం వంటి అంశాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. అయితే ప్రతి ఒక్కరూ పీల్చే కలుషిత గాలి ప్రభావాన్ని మాత్రం ఆరోగ్య కార్యక్రమాల్లో తగినంతగా పరిగణించడం లేదు. గాలిలో ఉండే అతి సూక్ష్మ ధూళికణాలు శరీరంలోకి ప్రవేశించి రక్తనాళాల్లో వాపును పెంచుతాయి. ధమనులను గట్టిపరచడం, రక్తపోటును పెంచడం, ఇన్సులిన్ పనితీరును దెబ్బతీయడం వంటి ప్రభావాలు చూపుతాయి. వీటి కారణంగా పక్షవాతం, గుండె జబ్బులు, ఊపిరితిత్తుల వ్యాధులు, క్యాన్సర్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. పొగతాగని వారిలోనూ ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు ఇవి కారణమవుతాయి.

కాలుష్యం కారణంగా అనేక మరణాలు..

2025లో ప్రచురితమైన లాన్సెట్ ఆరోగ్య, వాతావరణ మార్పుల నివేదిక ప్రకారం.. 2022లో భారత్‌లో పీఎం2.5 కాలుష్యం కారణంగా సుమారు 17.2 లక్షల మంది మరణించారు. 2010తో పోలిస్తే ఈ సంఖ్య 38 శాతం పెరిగింది. పది నగరాల్లో 2008 నుంచి 2019 వరకు జరిగిన మరణాలను పరిశీలించిన 2024 అధ్యయనం ప్రకారం, ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన పరిమితికి మించిన కాలుష్యం కారణంగా మొత్తం మరణాల్లో 7.2 శాతం సంభవించాయి. ఢిల్లీలో ఈ వాటా అత్యధికంగా 11.5 శాతంగా నమోదైంది. పీఎం2.5 స్థాయిలో ప్రతి 10 మైక్రోగ్రాముల పెరుగుదలతో రోజువారీ మరణాల సంఖ్య 1.4 శాతం పెరిగింది. కాలుష్యం అనుమతించిన పరిమితుల్లో ఉన్న రోజుల్లో కూడా మరణాల ప్రమాదం పెరుగుతున్నట్లు పరిశోధన వెల్లడించింది. వాయు కాలుష్యం వల్ల 2022లో భారత్‌కు సుమారు 339.4 బిలియన్ డాలర్ల ఆదాయ నష్టం వాటిల్లింది.

ప్రభుత్వాలు ఏం చేయాలి..?

ఈ సమస్యను తగ్గించేందుకు ఆరోగ్య విధానాల్లో మార్పులు అవసరం. ఆరోగ్య కేంద్రాల్లో రక్తపోటు, మధుమేహం పరీక్షలతో పాటు ప్రజలు ఉపయోగించే వంట ఇంధనం, ప్రయాణించే మార్గాలు, భారీ వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో నివాసం వంటి వివరాలను కూడా సేకరించాలి. అధిక కాలుష్యం ఉన్న రోజుల్లో మాస్కుల వినియోగం, ఇంటి లోపలి గాలి నాణ్యత, వ్యాయామం చేసే సమయం గురించి సూచనలు ఇవ్వాలి. ప్రస్తుతం భారత్ నిర్దేశించిన రోజువారీ పీఎం2.5 పరిమితి 60 మైక్రోగ్రాములు కాగా, ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిన పరిమితి 15 మైక్రోగ్రాములుగా ఉంది. ఈ స్థాయికి చేరుకునేలా దశలవారీగా చర్యలు చేపట్టాలి. ఆసుపత్రులు రోజువారీ గాలి నాణ్యత సూచీతోపాటు గుండె, శ్వాసకోశ సమస్యలతో చేరుతున్న రోగుల వివరాలను కూడా వెల్లడించాలి.



నా జీవితం ఏమైపోయేదో తెలీదు: విశ్వక్ సేన్

‘ఈ నగరానికి ఏమైంది రిపీట్’ సినిమాతో మరోసారి ప్రేక్షకులను అలరిస్తున్నారు నటుడు విశ్వక్ సేన్. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లతో దూసుకెళ్తోంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం నిర్వహించిన బ్లాక్‌బస్టర్ వేడుకలో విశ్వక్ సేన్ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు.

‘కాలేజీ రోజుల్లో నాతో గొడవపడిన ఓ వ్యక్తి.. ఆడిషన్స్‌లో అవకాశం రాకపోవడంతో నాపై కక్ష పెంచుకున్నాడు. ఓ అమ్మాయి పేరుతో నకిలీ జీమెయిల్ ఖాతా సృష్టించి తరుణ్ భాస్కర్‌కు బెదిరింపు మెయిల్ పంపించాడు. ఆ మెయిల్ చూసిన తరుణ్ భాస్కర్ తొలుత తనను సినిమా నుంచి తప్పించాడు’ అని తెలిపాడు.

భాస్కర్‌తో మాట్లాడా..

అయితే ఈ విషయంపై తర్వాత భాస్కర్‌తో మాట్లాడాను. ‘నాకు సినిమా వద్దు. కానీ ఆ మెయిల్ నాకు పంపించు. నేను నిర్దోషినని నిరూపించుకుంటాను అని అడిగాను. ఆ రోజు తరుణ్ నా మాట నమ్మి మెయిల్ పంపించారు. కేవలం 24 గంటల్లోనే అది ఓ వ్యక్తి చేసిన నకిలీ పని అని తేలిపోయింది. ఆ రోజు తరుణ్ నా మాట నమ్మకపోయి ఉంటే నా జీవితం ఏమైపోయేదో తెలీదు.

పాతాళంలోకి వెళ్లిపోతున్న నన్ను కాలర్ పట్టుకుని పైకి లాగింది తరుణ్ భాస్కరే. నా కన్నతల్లిదండ్రులు, మా అక్క నాకు 50 శాతం సంస్కారం నేర్పిస్తే.. మిగిలిన 50 శాతం తరుణ్ దగ్గరే నేర్చుకున్నాను. ఆయన నా రక్తసంబంధం లాంటి సోదరుడు” అంటూ విశ్వక్ భావోద్వేగానికి లోనయ్యారు.



అశ్విన్స్’ ఫేమ్ తరుణ్ తేజతో శ్రుతీంహాసన్ కొత్త సినిమా!

విభిన్నమైన కథలు, క్వాలిటీ సినిమాలను ప్రేక్షకులకు అందిస్తున్న నిర్మాణ సంస్థ శాంతి టాకీస్. తాజా ఈ సంస్థ కొత్త సినిమాను అధికారికంగా ప్రకటించింది. అరుణ్ విశ్వ నిర్మిస్తున్న ఈ సినిమాలో శ్రుతి హాసన్ హీరోయిన్‌గా నటించనున్నారు. విమర్శకుల ప్రశంసలు అందుకున్న హారర్ థ్రిల్లర్ ‘అశ్విన్స్’తో గుర్తింపు తెచ్చుకున్న తరుణ్ తేజ ఈ సినిమాకు కథ అందించడంతో పాటు దర్శకత్వం వహించనున్నారు. శివ కార్తికేయన్ హీరోగా మడోన్ అశ్విన్ దర్శకత్వంలో వచ్చిన ‘మావీరన్’, సిద్ధార్థ్ హీరోగా శ్రీగణేష్ దర్శకత్వంలో తెరకెక్కిన ‘3బీహెచ్‌కే’ వంటి సినిమాలతో శాంతి టాకీస్ విభిన్నమైన కథలను, కొత్త తరహా సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ను ప్రేక్షకులకు అందిస్తోంది.తమిళ, తెలుగు, హిందీ సినిమాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న శ్రుతి హాసన్, విభిన్నమైన పాత్రల్లో నటిస్తూ మంచి పెర్ఫార్మర్‌గా పేరు తెచ్చుకున్నారు. నటనతో పాటు సింగర్‌గా, మ్యూజీషియన్‌గా కూడా ఆమెకు మంచి గుర్తింపు ఉంది. ప్రతి సినిమాలో తనదైన ప్రత్యేకతను చూపించే శ్రుతి హాసన్, శాంతి టాకీస్ బ్యానర్‌పై తెరకెక్కనున్న ఈ కొత్త తమిళ సినిమాలో లీడ్ రోల్‌లో కనిపించనున్నారు. ఇటీవల విడుదలైన ‘ఆకాశంలో ఒక తార’ సినిమాలో శ్రుతి హాసన్ పోషించిన రోహిణి పాత్రకు మంచి గుర్తింపు లభించింది. లేడీ ఎంటర్ పెన్యూర్‌గా ఆమె ఈ సినిమాలో చక్కని భావోద్వేగాలను పలికించి మెప్పించింది.భాషలు నేర్చుకోండిగతంలో వసంత్ రవి హీరోగా నటించిన ‘అశ్విన్స్’ సినిమాకు తరుణ్ తేజ దర్శకత్వం వహించారు. సైకలాజికల్ హారర్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ సినిమా విభిన్నమైన కథనం,

రజినీకాంత్ ‘ధర్మన్’ షూటింగ్‌పై కీలక అప్‌డేట్.. డిసెంబర్ మూడో వారానికే పూర్తి?



సూపర్ స్టార్ రజినీకాంత్ వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్నారు. ఇటీవల ‘జైలర్ 2’తో బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించిన ఆయన.. ఇప్పుడు మరో క్రేజీ ప్రాజెక్ట్‌తో బిజీగా ఉన్నారు. యువ దర్శకుడు అశ్వత్ మారిముత్తు తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి ‘ధర్మన్’ అనే టైటిల్ ప్రచారంలో ఉంది. ఈ సినిమాపై ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ మూవీ షూటింగ్‌కు సంబంధించి ఓ ఆసక్తికరమైన వార్త కోలీవుడ్ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. ‘ధర్మన్’ చిత్రాన్ని మేకర్స్ ఎంతో పక్కా ప్రణాళికతో తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. అనుకున్న షెడ్యూల్స్ ప్రకారమే షూటింగ్ కొనసాగిస్తూ వీలైనంత త్వరగా సినిమాను పూర్తి చేయాలని దర్శకుడు అశ్వత్ మారిముత్తు భావిస్తున్నారట. ఈ క్రమంలో డిసెంబర్ మూడో వారానికల్లా మొత్తం షూటింగ్‌ను ముగించాలని చిత్ర బృందం లక్ష్యంగా పెట్టుకున్నట్లు కోలీవుడ్‌లో ప్రచారం జరుగుతోంది.

భారత్ చేతిలో చిత్తు చిత్తుగా ఓడిన యూఏఈ



ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ వన్డే టోర్నీ లో భారత్ – ఎ జట్టు సెమీస్‌కు దూసుకెళ్లింది. ఇవాళ(మంగళవారం) యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. 250 పరుగుల లక్ష్యాన్ని కేవలం 14.2 ఓవర్లలోనే యువ భారత్ అలవోకగా ఛేదించింది. వైభవ్ సూర్యవంశీ (204) వీర విధ్వంసం సృష్టించి యూఏఈ బౌలర్లకు చుక్కలు చూపించాడు. లిస్ట్ ఎ క్రికెట్‌లో ఫాస్టెస్ట్ సెంచరీ, 150, డబుల్ సెంచరీ చేసిన బ్యాటర్‌గా వైభవ్ చరిత్ర సృష్టించాడు. 16 బంతుల్లో 50, 28 బంతుల్లో 100, 40 బంతుల్లో 150, 52 బంతుల్లో 200 పరుగులు పూర్తి చేసుకున్నాడమ్యాచ్ విషయానికి వస్తే...టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన యూఏఈ నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 249 పరుగులు చేసింది. వన్ డౌన్ బ్యాటర్ హర్‌ప్రీత్ సింగ్ భాటియా (144 బంతుల్లో 130; 12 ఫోర్లు, 4 సిక్సర్లు) సూపర్ సెంచరీతో రాణించాడు. అయితే మిగతా ప్లేయర్లు ఆశించిన స్థాయిలో బ్యాటింగ్ చేయలేదు. చివర్లో కెప్టెన్ బాసిల్ హమీద్ (36 నాటౌట్) ఓ మోస్తరు ఇన్నింగ్స్ ఆడటంతో యూఏఈ 250 మార్క్ దగ్గరగా

వైభవ్ సూర్యవంశీ మహోగ్రరూపం.

ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ 2026 టోర్నీలో భాగంగా యూఏఈతో ఇవాళ జరిగిన మ్యాచ్‌లో భారత-ఎ జట్టు 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన యూఏఈ.. హర్ప్రీత్ సింగ్ భాటియా (144 బంతుల్లో 130; 12 ఫోర్లు, 4 సిక్సర్లు) సూపర్ సెంచరీతో కదంతొక్కడంతో నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 249 పరుగులు చేసింది.

అనంతరం లక్ష్య ఛేదనలో భారత-ఎ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ (53 బంతుల్లో 204; 7 ఫోర్లు, 28 సిక్సర్లు) పూనకం వచ్చినట్లు ఊగిపోయి రికార్డు డబుల్ సెంచరీతో విరుచుకుపడటంతో భారత్ కేవలం 14.2 ఓవర్లలోనే 3 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది.

సెమీస్‌కు భారత్

ఈ గెలుపుతో భారత ఎ జట్టు సెమీస్‌కు చేరింది. గ్రూప్ బి నుంచి పాకిస్తాన్ ఎ ఇదివరకే సెమీస్ బెర్త్ ఖరారు చేసుకుంది. గ్రూప్ ఎ నుంచి శ్రీలంక, బంగ్లాదేశ్ ఎ జట్లు సెమీస్‌కు అర్హత సాధించాయి.

ఈ ఇన్నింగ్స్‌లో వైభవ్ లిస్ట్-ఏ క్రికెట్‌లో దాదాపు అన్ని బ్యాటింగ్ రికార్డులు బద్దలు కొట్టాడు.

క్రికెట్‌లో అత్యంత వేగవంతమైన డబుల్ సెంచరీ (బంతుల పరంగా)52 వైభవ్ సూర్యవంశీ (ఇండియా-ఎ) జం యూఏఈ 2026

103 చాడ్ బోవ్స్ జం ఒటాగో 2024

114 ఎన్ జగదీసన్ (తమిళనాడు) జం అరుణాచల్ బెంగళూరు 2022

114 హ్యారీ బ్రూక్ (ఇంగ్లాండ్) జం శ్రీలంక రావల్పిండి 2026మొత్తం ప్రొఫెషనల్ క్రికెట్‌లో ఒక ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు



28 వైభవ్ సూర్యవంశీ ఇండియా ూూ జం ఖూజు 2026
26 తన్మయ్ అగర్వాల్ హైదరాబాద్ జం అరుణాచల్ హైదరాబాద్ 2024 (రంజీ)
23 కోలిన్ మున్రో ఆక్లాండ్ జం సెన్ డిస్ నేపియర్ 2015 (ప్లంకెట్ షీల్డ్)23 డి'ఆర్సీ షార్ట్ వెస్ట్రన్ ఆస్ట్రేలియా జం క్వీన్స్‌లాండ్ సిడ్నీ 2018 (వన్డే కప్)
28 వైభవ్ సూర్యవంశీ ఇండియా ూూ జం ఖూజు 2026
23 డార్సీ షార్ట్ వెస్ట్రన్ ఆస్ జం క్వీన్స్‌లాండ్ సిడ్నీ 2018
21 బెవాన్ జాకబ్స్ ఆక్లాండ్ జం ఒటాగో ఆక్లాండ్ 2026 క్రికెట్‌లో వేగవంతమైన 150 (బంతుల పరంగా)
40 వైభవ్ సూర్యవంశీ ఇండియా ూూ జం యూఏఈ 202659 వైభవ్ సూర్యవంశీ బీహార్ జం అరుణాచల్ రాంచీ 202564 ఏబీ డి విలియర్స్ దక్షిణాఫ్రికా జం వెస్టిండీస్ జోహన్నెస్‌బర్గ్ 2015
65 జోస్ బట్లర్ ఇంగ్లండ్ జం నెట్ ఆమ్‌స్టెల్వీన్ 2022 క్రికెట్‌లో ఫాస్టెస్ట్ సెంచరీలు (బంతుల పరంగా)
28 వైభవ్ సూర్యవంశీ ఇండియా ూూ జం ఖూజు 2026
29 జేక్ ఫ్రేజర్-మెక్‌గర్క్ సౌత్ ఆస్ జం టాస్మానియా అడిలైడ్ 2023

Printed , Published AND Owned by GUNTOJU VISHNUMURTHY, Printed at V. M. PRINTER'S Plot no 108,Shivashankar Colony , Kuntloor (v), Abdullapurmet (m), Rangareddy district, Telangana. Published at V. M. PUBLICATIONS,plot no 108,Shivashankar colony, Kuntloor (v), Abdullapurmet (m), Rangareddy district, Telangana state. Pin: 501505. Editor : GUNTOJU VISHNUMURTHY, RNI NO : APTEL : 31957 / 2009. CELL NO : 9676549223.